RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 315, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 18 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

# 'ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడకుండా చర్యలు ఉండాలి'

## నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలి



హైదరాబాద్: ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈరోజు(మంగళవారం, ఫిబ్రవరి 17వ తేదీ) సచివాలయంలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్,హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరుల హాజరయ్యారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలి. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జి లను ఏర్పాటు పైన అధ్యయనం చేయాలి. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలి. అడ్వర్టైజింగ్ బోర్డుల ఏర్పాటు పైన జాగ్రత తీసుకోవాలి.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడకుండా చర్యలు ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వర్టైజింగ్ బోర్డులు కేటాయించాలి. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒక సారి ఫీజు వసూలు చేయాలి. అనధికార అడ్వర్టైజింగ్ బోర్డు పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వీధిదీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలి. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలి' అని సూచించారు.



# చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...

ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను: నాగబాబు

ప్రైవేట్ విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్' ప్రతిపాదన

ప్రభుత్వ పాఠశాలల మైదానాలను రుసుముతో వాడుకునే అవకాశం

విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం

ఫిట్‌నెస్‌లో మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆదర్శమన్న నాగబాబు

చదువుతో పాటు ఆటలు, యోగా తప్పనిసరి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

అమరావతి: విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని మిగతా.. 2లో

## ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్: హరీశ్ రావు




- కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ఫైర్
- జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శ
- కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ కాపాడుతున్నారని విమర్శ

## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని...
## ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్




బంగ్లాదేశ్ 11వ ప్రధానిగా తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారం

రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణంపై బీఎన్‌పీ ఎంపీల నిరాకరణ

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది

## వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారన్న మంత్రి

- వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్న నారా లోకేశ్
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్



అమరావతి: గత ప్రభుత్వం 2019-24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ మిగతా.. 2లో

## ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే
# హెలికాప్టర్ తయారుచేస్తాం



ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు

భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ

ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి అని వెల్లడి మిగతా.. 2లో

## కేసీఆర్‌ది ఏ జాతి అంటావా..
# ఇదే మా జాతి

: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు

కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య

మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్

సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య మిగతా.. 2లో

## ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్!

రికార్డుకు చేరువైన అపర కుబేరుడు




స్పేస్ ఎక్స్ అధినేత ప్రస్తుత ఆస్తులు 850 బిలియన్ డాలర్లు

'స్పేస్ ఎక్స్ ఎక్స్ ఏఐ' డీల్ కుదిరితే భారీగా పెరగనున్న మస్క్ సంపద

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక..
# బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు షాక్!



- బీఆర్ఎస్ మెజార్టీ సీట్లు దక్కించుకోవడంతో చైర్మన్‌గా ఎన్నికైన సుదర్శన్ రెడ్డి
- 19వ వార్డు కౌన్సిలర్ అదృశ్యం కావడంపై హైకోర్టులో పిటిషన్
- యథాతథ స్థితిని కొనసాగిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

2లో

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




- విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు
- నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

# ఏపీలో టెక్ పాలన అమోఘం...

## సోషల్ మీడియాలోనూ ఆశ్చర్యం వ్యక్తం చేసిన బిల్ గేట్స్!

ఏపీలో పర్యటించిన బిల్ గేట్స్

సీఎం చంద్రబాబుతో కలిసి ఆర్టీజీఎస్ సందర్శన

పాలనలో, అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగాన్ని చూసి ఆశ్చర్యపోయిన గేట్స్




అమరావతి: కృత్రిమ మేధ (ఏఐ), టెక్నాలజీ వినియోగంతో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధిని చూడటం ఎంతో ఉత్సాహంగా అనిపించిందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో తనకు ఘన స్వాగతం పలికినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన చంద్రబాబు చేసిన ట్వీట్ ను ఎక్స్ ఖాతాలో రీపోస్ట్ చేశారు. (ఫిబ్రవరి 16న) బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు ఆయనకు స్వాగతం పలకగా, అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా.. 2లో

## బంగ్లా నూతన ప్రధానితో ఓం బిర్లా భేటీ..
## భారత్‌కు రావాలని ఆహ్వానం




బంగ్లా 11వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బీఎన్‌పీ చైర్మన్ తారిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రతినిధిగా హాజరైన స్పీకర్

బంగ్లా నూతన ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని విదేశాంగ శాఖ ప్రకటన

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న చిక్కిరి శ్రీకాంత్

(టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణ సొంత గ్రామంలో చేయడం సంతోషంగా ఉందన్నారు, మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు సిరిపురం యాదయ్య 37వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారు భగభగ మండే మంటల్లో ఉద్యమ స్ఫూర్తిని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ కలలుగన్న తెలంగాణ కోసం సమాన హక్కులు ప్రతి ఒక్కరికి అందజేయడమే లక్ష్యంగా అమరుడయ్యాడు ఓయూ ఎన్సిటీ గేట్ వద్ద ఒంటికి నిప్పు అంటించుకొని ఆత్మార్పణ చేశారు 85% గాయాలతో తెలంగాణ ఏర్పాటు కోసం ఆయన చనిపోయి నేడు తెలంగాణ వ్యాప్తంగా.. సిరిపురం యాదయ్య జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని ముఖ్యంగా అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహేశ్వరం రాజేష్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు లావణ్య జగన్, తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య గారి అన్నయ్య వదిన తో పాటు యాదయ్య మేనమామ దాస వెంకటయ్య నేత, తో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్, బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)ఫిబ్రవరి 17.: సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) మరియు నిజామాబాద్ రూరల్ మాజీ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మండలాధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజలకు సేవలందించిన నాయకుడని కొనియాడరు. ఇద్దరు నాయకులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండలన ప్రజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యాల పెంపు దిశగా స్కిల్ బిల్డ్ ఏఐ వర్క్‌షాప్




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు కళాశాలలో " స్కిల్ బిల్డ్ -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశం పై ఒక రోజు వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ముఖ్య అతిథిగా హాజరై వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తున్నదని, విద్యార్థులు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని తమ కెరీర్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఏఐ , డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉంటాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వర్క్‌షాప్‌లను సద్వినియోగం చేసుకొని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. డీన్ డాక్టర్ వి. సుదర్శన్ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీ ఆరోగ్యం, విద్య, పరిశ్రమ, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, ప్రాక్టికల్ జ్ఞానం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఐబిఎమ్ హెడ్ రాఘవేందర్ రావు ఏఐ యొక్క ప్రాథమిక అంశాలు, మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశ్రమలో ప్రస్తుతం అవసరమైన నైపుణ్యాలు, ప్రాజెక్టుల ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమం లో టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

## ఖమ్మం కోర్టులో కేసిఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ఆశాజ్యోతి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కోర్టు ఆవరణలోఘనంగాకేకు కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమం లో లీగల్ సెల్ సభ్యులు జేపీసీ చైర్మన్ బిచ్చాల తిరుమల రావు ,తొండపు వెంకటేశ్వరరావు ,దిరిశాలకృష్ణారావు,కొత్త వెంకటేశ్వరరావు, మల్లేబోయినవల్లరాజఎం. హనుమంతరావు , చింతల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 15 ఏళ్లు నిండిన అమ్మాయిలకు అలర్ట్

## ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ ప్రభుత్వం కీలక ప్రకటన



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గర్భాశయ క్యాన్సర్‌ను అరికట్టేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను పంపిణీ చేసేందుకు సిద్ధమైంది. ఉచితంగా ఈ టీకాను అమ్మాయిలకు అందించనుంది. రాష్ట్రంలో 15 ఏళ్ల వయస్సు ఉన్న అమ్మాయిలకు ఈ టీకా వేస్తారు. రాష్ట్రంలో ఈ వయస్సు ఉన్న అమ్మాయిలు దాదాపు 4 లక్షల మంది ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీంతో వీరందరికీ ఉచితంగా వ్యాక్సిన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అందించనుంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా మైక్రో ప్లానింగ్ సర్వే ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతోంది. ఈ సర్వే ద్వారా 15 ఏళ్ల వయస్సు ఉన్న అమ్మాయిలు ఏ స్కూళ్లల్లో ఉన్నారు..? ఎంతమంది ఉన్నారు..? బయట ఎంతమంది ఉన్నారు? అనే సమగ్ర వివరాలను సేకరిస్తోంది.

### హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎందుకు..?

ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. హెచ్‌పీవీ అనే వైరస్ వల్ల సర్వైకల్ క్యాన్సర్ సోకుతుంది. మహిళల్లో దాదాపు 90 శాతం వరకు ఈ వైరస్ వల్లే సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. తెలంగాణలోనూ సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదుతున్నాయి. తెలంగాణలోని మహిళల్లో రొమ్ము క్యాన్సర్ బారిన పడేవారు ఎక్కువమంది ఉండగా రెండో స్థానంలో సర్వైకల్ క్యాన్సర్ ఉంది. దీంతో దీనిని నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించేందుకు సిద్ధమవుతోంది. దీని వల్ల మహిళలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చని, ఆ వ్యాధిని అడ్డుకునే లక్షణాలు ఈ వ్యాక్సిన్‌కు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

### సర్వైకల్ క్యాన్సర్ ఎందుకు వస్తుంది..?

లైంగిక సంబంధాలు, చిన్న వయస్సులోనే మ్యారేజ్ చేసుకోవడం, ఎక్కువసార్లు ప్రసవాలు, శుభ్రత పాటించకపోవడం వంటి కారణాలతో హెచ్‌పీవీ వైరస్ సోకుతుంది. వైరస్ సోకిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాతే దీని లక్షణాలు బయటపడతాయి. దీంతో అమ్మాయిలు యుక్త వయస్సుకు రాగానే ఈ వ్యాక్సిన్ వేయించడం వల్ల సర్వైకల్ క్యాన్సర్ బారిన పాడకుండా కాపాడుకోవచ్చు. దీంతో తల్లిదండ్రులు తమ కూతుళ్లకు ఇది వేయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. బయట ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలంటే ఒక్కో డోసుకు రూ.2 వేల నుంచి రూ.4 వేల ఖర్చు అవుతుంది. మూడు డోసుల వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉంటుంది. దీనికి వేలల్లో ఖర్చు అవుతుంది. దీంతో తల్లిదండ్రులకు ఆ భారం తగ్గించేందుకు ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. వ్యాక్సిన్ల పంపిణీకి ప్రభుత్వం పూర్తి ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమైంది. సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తోంది. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక ఒకసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.

# ఖమ్మం లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు, జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో ఖమ్మంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్




యువజన విభాగం ఖమ్మం అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు





పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్,బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాధపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు



నాయక్, రఘునాధపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ,బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత,తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్స్-ట్రైనింగ్ ఫలితం

ఐటీ రంగంలో విద్యార్థి ఉద్యోగ సాధన



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన రినెక్స్ టెక్నాలజీస్, బెంగళూరు సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గా రూ.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ నియామకం పొందినందుకు కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాలు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ వల్లే విద్యార్థులు మంచి సంస్థల్లో ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన అకడమిక్ బేస్ తో పాటు పరిశ్రమకు అనుగుణమైన ట్రైనింగ్ అందించడం ప్రధాన లక్ష్యంగా కొనసాగు తోందని, సిద్ధాంత విజ్ఞానాన్ని ప్రాయోగిక నైపుణ్యాలతో సమన్వయం చేస్తూ విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడం జరుగుతుందని, ఇది విద్యార్థి కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, కళాశాల అందిస్తున్న నాణ్యమైన అకడమిక్--టెక్నికల్ శిక్షణ ఫలితమని, మరింతమంది విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల కట్టుబడి ఉంటుందని, ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మా కళాశాలలో అమలు చేస్తున్న బలమైన అకడమిక్ ప్రణాళిక, ఫలితాలపై దృష్టి పెట్టిన బోధనా విధానం, నిరంతర ట్రైనింగ్ కార్యక్రమాల సమిష్టి ఫలితం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

## రైతు వేదికల నందు "రైతు నేస్తం"




ఖమ్మం వ్యవసాయం, నేటి శుభోదయ ::: వేసవిలో కూరగాయల సాగు, పుచ్చకాయ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు "రైతు నేస్తం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని రైతు వేధికల నందు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా లోని



వివిధ మండలాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ కె. నాగరాజు, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు వేసవి కాలంలో కూరగాయలు, పుచ్చకాయ సాగులో అనుసరించాల్సిన సాంకేతిక పద్ధతులపై వివరమైన సూచనలు అందించారు. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుండి పంటలను రక్షించే విధానాలు, తగిన రకాల ఎంపిక, విత్తన శుద్ధి, నీటి యాజమాన్యం, మల్చింగ్ విధానం, చుక్కపోతు పద్ధతి వినియోగం వంటి అంశాలను వివరించారు. అలాగే యూరియా వినియోగంపై సమతుల ఎరువుల పద్ధతి అనుసరించాలని, నేల పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలపై శాస్త్రవేత్తలు రైతులను అప్రమత్తం చేశారు. సమగ్ర పోషక నిర్వహణ (ఐఎన్



ఎం ), సమగ్ర పురుగుల నియంత్రణ (ఐపిఎం) పద్ధతులను అనుసరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. మధుసూదన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, రైతు సమూహాలు, ప్రగతిశీల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వేసవి సాగుపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, నీటి, ఎరువుల సమర్ధ వినియోగంపై ప్రాముఖ్యత తెలిసిందని అధికారులు తెలిపారు. జిల్లాలో వేసవి పంటల విస్తరణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

## నేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుక

కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం స్వీట్లు పంచుకున్న అభిమానులు,కార్యకర్తలు




నేలకొండపల్లి, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సాధకుడు, తెలంగాణ రథసారథి, తెలంగాణ జాతిపిత మన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 జన్మదిన వేడుకను నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ



కార్యాలయంలో మండల నాయకులు,టౌన్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ ఎన్నెబోయిన శ్రీను, టౌన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, మండల నాయకులు శీలం దుర్గ, టౌన్ సెక్రెటరీ ఎం డి వాజీద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, టౌన్ యూత్ అధ్యక్షుడు పగిడి కత్తుల శ్రీకాంత్, కుండ శ్రీను, భూక్య సుధాకర్, ఎస్ కే హుస్సేన్, అనగాని నరసింహారావు, సిద్దు, వినయ్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతీ నగర్లో ఆధ్యాత్మిక జ్యోతి ప్రత్యేక పూజలు ..





నేటి శుభోదయ .చిత్తూరు జిల్లా నగరి : నగరి నియోజకవర్గ గుండ్రాజు కుప్పం పంచాయతీ కి సంబంధించిన మారుతీ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓం శక్తి మందిరమునకు ఆధ్యాత్మిక జ్యోతినీ ఘనంగా ప్రత్యేక పూజలు చేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శక్తి వీటి భాస్కర్ మాట్లాడుతూ నగిరి నియోజకవర్గం లో మరియు చిత్తూరు రూరల్ తిరుపతి రూరల్ సంబంధించిన ఓం శక్తి భక్తులు గృహాలకి ఆధ్యాత్మిక జ్యోతి నుండి ప్రత్యేక పూజలు చేసి జ్యోతి నుండి దీపం వెలిగించి మూల మంత్రం చదివి ఆ కుటుంబానికి చెందినవారు అష్ట ఐశ్వర్య ఐశ్వర్యాలతో మరియు ఆయురారోగ్యంతో కుటుంబ సభ్యులందరూ బాగుండాలని సంకల్పం చేసి జిల్లా అధ్యక్షులు టి గంగాధరం అధ్యక్షతన ఈ జ్యోతి పూజలు చేసి ఆధ్యాత్మిక గురువులు పూజ శ్రీ బంగారు అడిగలారు అవతార దినోత్సవం సందర్భంగా మేల్మరువత్తూరు ఆధ్యాత్మిక జ్యోతి ఫిబ్రవరి 28వ తారీఖు ఆధ్యాత్మిక జ్యోతి యాత్ర బయలుదేరుణ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మారుతి నగర్ లీడర్లు లోకనాథం శేఖర్ శ్రీనివాసులు సుధాకర్ వెంకటేశులు మరియు ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి,ఫిబ్రవరి-1 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్న యూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ సేవలు, 2ఊ ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ టాబ్లెట్ వాడాలి



అవనిగడ్డ, ఫిబ్రవరి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) : చిన్నారుల కడుపులో నులిపురుగులు ఉంటే పోషకాల లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటుందిని మెడికల్ అధికారిణి పుష్పదీవెన, సర్పంచ్ డాక్టర్ దాసరి విజయకుమార్ లు అన్నారు. మంగళవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకుని పులిగడ్డలోని



గురుకుల పాఠశాల, ఎం. పి. యు. పి పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగులను నివారణకు మందులను పంపిణి చేసిన అనంతరం మాట్లాడారు. నులిపురుగులు ఉన్న చిన్నారులకు శరీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని అన్నారు.అందువల్ల అల్బెండజోల్ టాబ్లెట్ ద్వారా నయమవుతుందని మెడికల్ అధికారి సిహెచ్ఓ పుష్ప దీవెన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జాన్, ఎంపీయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రియాంక, ఉపాధ్యాయురాలు విమల , ఏఎన్ఎం సునీత, లత, ఆశవర్కర్లు నిర్మల, సుబ్బమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# గోశాల కు గో దాణా వితరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: మాఘ బహుళ అమావాస్య (విశేషమైన తిథి. భౌమ అమావాస్య మౌని అమావాస్య గా ప్రత్యేకం) సందర్భంగా ఖమ్మం స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.83,000/-ల విలువ కలిగిన గో గ్రాసమును గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.52,000/-, టేకులపల్లి గోశాలకు రూ.14,000/-, భద్రాచలంలోని కల్పతరు సాలగ్రామ శ్రీ నరసింహ స్వామి గోశాలకు రూ.12,000/-, 3వ పట్టణములోని శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి గోశాల, శ్రీ శారదాంబ గోశాల, శ్రీ రంగనాథ స్వామి గోశాల మరియు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాలల వారికి రూ 5,000/-ల విలువ గలిగిన దాణా ను దాతల పక్షనా వితరణ చేశారు. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్థంభాద్రి వాసుని మరియు నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్యులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారి తరపున కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేశారు. ఈ గో సేవా కార్యక్రమం లో తూములూరి లక్ష్మీ నరసింహారావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, ఆత్మకూరి రామారావు,గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్, వంగవీటి నవీన్,బుర్రి చంద్రం, కటకం భాస్కర్, సుంకర యల్లారావు, దాల్ యజమానులు వజినేపల్లి నరసింహ రావు, జల్లేపల్లి శ్రీరామ్ రావు, పెనుగొండ ఉమాశంకర్ రావు, కొత్తా రాజేశ్వరరావు, యు మల్లిఖార్జున రెడ్డి, చల్లా రమేష్, ఎస్ శ్రీనివాసరెడ్డి, మోతుకూరి రవి, జూలకంటి సంతోష్ తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గం లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించిన భీఆర్ఎస్ పార్టీ శ్రేణులు




మంథని, ఫిబ్రవరి-17 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్,కాటారం, మహదేవ్ పూర్, మహాముత్తారం, పలిమెల మండల కేంద్రాల్లో



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు భీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మంథని మండల కేద్రంలో ఈ కార్యక్రమం లో మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఆరెపల్లి కుమార్, తగరం శంకర్ లాల్ , మంథని విజయ్ కుమార్, గోబ్బురి వంశీ, పుప్పాల తిరుపతి, గట్టయ్య, ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుడు

# సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

## పాలమాకుల జంగయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 34వ జయంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ప్రజలు నీళ్ల నిధులు నియామకాలు ప్రతి తెలంగాణ పౌరుడి సొంతమని తెలంగాణ సాధనలో భాగంగా తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా పెట్రోల్ పోసుకొని ప్రాణ త్యాగం చేసుకున్న అమరుడు సిరిపురం యాదయ్య ను తెలంగాణ గడ్డ మరువదని అన్నారు. తెలంగాణ సాధన కోసం తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా అమరుడైన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య, మహేశ్వరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మహేశ్వరశీ సిపిఐ మండల కార్యదర్శి దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి, రాములు నరేష్ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి


# ఏదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్పర్సన్ గా ఎన్నికైన పోకబత్తిని అనిత కి శుభాకాంక్షలు తెలిపిన పేరం మల్లయ్య



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీకి నూతన చైర్పర్సన్ గా పోకబత్తిని అనిత ప్రమాణస్వీకారం చేశారు. ఆమెను మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ మాల జాతి బిడ్డ కీ చైర్పర్సన్ గా అవకాశం కలిపించినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. ఇక ముందు ముందు ఎన్నో పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణ చేసిన సబితా ఇంద్రారెడ్డి

## సిరిపురం యాదయ్య తెలంగాణ చరిత్రలో ధ్రువతారగా నిలిచి ఉంటారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 35 వ జయంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. సమస్త తెలంగాణ ప్రజల మనస్సులలో యాదయ్య ఎప్పటికి నిలిచి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో అమరుడు యాదయ్య గారి కుటుంబ సభ్యులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గగన్ పహాడ్ దర్గా బాబా ఫరీదుద్దీన్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(నేటి శుభోదయ):గగన్ పహాడ్ దర్గాలో అత్యంత వైభవంగా జరుగుతున్న హజరత్ బాబా ఫరీదుద్దీన్(రహ్మతుల్లా అలైహి)ఉర్సు షరీఫ్ ఉత్సవాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఫిబ్రవరి 16,17 తేదీలలో జరుగుతున్న



ఈ వార్షిక ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే దర్గాను సందర్శించి,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత సామరస్యానికి దర్గా ఉత్సవాలు ప్రతీకలని,నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని బాబా వారిని కోరుకున్నట్లు తెలిపారు.దర్గా కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు సరికొండ వెంకటేశ్,రాజు,సన్నావుల వికలాంగుల సమస్య అధ్యక్షులు మహబూబ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు, అక్రమ రవాణాకు అడ్డుకట్ట




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక తోలకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటు సంబంధిత



లారీ యాజమాన్యం, ఏజెంట్లపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్ పోస్ట్ వద్ద ఇసుక టిప్పర్, ట్రాక్టర్ ను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏపీ 39 డబ్లూజి 5777,




ఏపీ 39 డబ్లూఎఫ్ 1888 నంబర్ గల రెండు లారీలను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో స్థానిక తల్లాడ ఎస్ఐ కు వచ్చిన సమాచారం మేరకు రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అదేవిదంగా ఈరోజు తెల్లవారు జామున లారీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూపి 2998 గల ఇసుక టిప్పర్ ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేంసూరు మండలంలో వెంకటాపురం గ్రామంలోకి ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసులు లారీని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను బాణాపురం గ్రామం దగ్గర పట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధిత కోర్టు ఉద్యోగి కి లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ చేయుత



మచిలీపట్నం, ఫిబ్రవరి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జిల్లా కోర్టు ఉద్యోగి అర్జా లక్ష్మి ఇంట్లో గ్యాస్ లీకేజ్ తో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సుమారు 7 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది.అర్జా లక్ష్మి తన భర్త సుబ్బారావు ముగ్గురు చిన్నపిల్లలతో కాపురం ఉంటుంది. గ్యాస్ లీకేజీతో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారు. మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బియ్యం బట్టలు, వంట సామాగ్రి, 5వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గతంలో ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ పరంగా ఇచ్చే 5,000 రూపాయలు రద్దుచేసి కేవలం 25 కేజీలు బియ్యం ఇవ్వటం సమంజసం కాదని అన్నారు. నిజమైన అగ్ని బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా పక్కా ఇల్లు నిర్మించి లక్ష రూపాయలు బ్యాంకు రుణం మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. బాధిత కుటుంబానికి మచిలీపట్నంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బాలాజీ కోరారు. రాబోయే వేసవికాలం పురస్కరించుకొని నగర ప్రజలు విద్యుత్తు షార్ట్ సర్క్యూటివ్ గ్యాస్ లీకేజీ పట్ల అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలను నివారించుకోవాలని బాలాజీ అన్నారు. మచిలీపట్నం చుట్టుపక్క ప్రాంతాలలో అగ్ని ప్రమాద బాధితులకు గత 15 సంవత్సరాలుగా అండగా ఉంటున్న లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు ఆదర్శప్రాయమని మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ తోట రాజేష్, మాజీ గ్రామ సర్పంచ్ శ్రీపతి చంద్రం, తమన్నఆదిత్య పోతేపల్లి సచివాలయం ఉద్యోగి ప్రభు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు



# తొర్రూర్ మునిసిపాలిటీని కాంగ్రెస్ అక్రమంగా కైవసం చేసుకుంది : ఎం పి వద్దిరాజు



ఖమ్మం, తొర్రూరు, నేటి శుభోదయ ::: తొర్రూర్ పట్టణ ప్రజల తీర్పునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అక్రమ పద్దతుల్లో మునిసిపాలిటీని కైవసం చేసుకోవడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన కుటుంబ సభ్యులు, పార్టీ




నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు. మునిసిపాలిటీలో 9 మంది కౌన్సిలర్స్ గెలిపించినా కూడా పట్టణ ప్రజల అభీష్టాన్ని,తీర్పును అధికార పార్టీ నాయకులు ఏ మాత్రం ఖాతరు చేయకుండా,గౌరవించకుండా కుట్రలు,కుతంత్రాలతో కౌన్సిల్ ను కైవసం చేసుకోవడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి దయాకర్ రావు,లోకసభ మాజీ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి మంగళవారం తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.సరిపడు సంఖ్యాబలం లేకున్నా కూడా తొర్రూర్ మునిసిపల్ కౌన్సిల్ ను ఎలాగైనా దక్కించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్ని సోమవారం పోలీసులతో యుద్ధ వాతావరణం సృష్టించి ఎన్నికను వాయిదా వేయించారని రవిచంద్ర మండిపడ్డారు.లోకసభ సభ్యురాలు కడియం కావ్య గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ లో ఎక్స్ అఫీషియో మెంబర్ గా కొనసాగుతూ నిబంధనలకు తిలోదకాలిచ్చి తొర్రూరులో తిరిగి నమోదు చేయించుకోవడం శోచనీయమన్నారు.ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన పత్రాలను ఎంపీ రవిచంద్ర మీడియా ప్రతినిధులకు చూపించారు.అన్ని వర్గాల ప్రజలు తమ పక్షానే ఉన్నారని, వాస్తవంగా,నైతికంగా బీఆర్ఎస్ విజయం సాధించిందని, కాంగ్రెస్ అనైతికంగా వ్యవహరించి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# ఎంపీ వద్దిరాజును పార్టీ ఆఫీస్ నుంచి బయటకు పంపిన పోలీసులు



తొర్రూరు, నేటి శుభోదయ ::: ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికల వేళ పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు నీడలా వెంటాడి ఇబ్బందులు సృష్టించడమే కాక ఛైర్మన్లు,వైస్ ఛైర్మన్లను



ఎన్నుకునే సందర్భంగా రాష్ట్రంలోని పలుచోట్ల కాంగ్రెస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పోలీసులు తొర్రూర్ పార్టీ ఆఫీస్ నుంచి బలవంతంగా బయటకు పంపారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ ఆఫీసులో కూర్చొని తన అనుచరులతో మాట్లాడుతున్న సందర్భంలో డీఏస్పీ ఒకరు తన బలగంతో పాటుగా చొచ్చుకువచ్చి అక్కడ నుంచి బలవంతంగా పట్టణం శివార్లు దాటించారు.పోలీసులు పార్టీ కార్యాలయంలో ఉన్న కార్యకర్తలందరిపై జులుం ప్రదర్శించి అక్కడ నుంచి తరిమేశారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తొర్రూర్ పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్



తొర్రూరు, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, అభివృద్ధి ప్రదాత, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు తొర్రూర్ లో ఘనంగా జరిగాయి.పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం తొర్రూర్




లోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉదయం జరిగిన మహానేత కేసీఆర్ జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా "హ్యాపీ బర్త్ డే కేసీఆర్ సార్ హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ లాంగ్ లివ్","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# సాంబయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



కామేపల్లి , నేటి శుభోదయ ::: కామేపల్లి మండలం కొమ్మినేపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చల్ల సాంబయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి భౌతిక కాయానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు, ఒక ఇంటి యజమాని కోల్పోవడం ఇంటి వాళ్లకు తీరని లోటుగా ఉంటుందని, మల్లి బాబు యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చల్ల సాంబయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చివరి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే మరణించారని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్,చల్ల మల్లయ్య చల్ల నాగేశ్వరరావు, చల్ల పెద్ద మల్లయ్య, బండి నాగేశ్వరరావు, దేరంగుల తిరపయ్య, రామచంద్రు, మొగిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని చాటిన వేల్పుల దంపతులు




వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన వేల్పుల మురళి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వేల్పుల మురళి తన సొంత గ్రామంలో తన సొంతడబ్బులతో మసీదుకు మైక్ వితరణగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చేతులమీదుగా వేల్పుల మురళి వల్లాపురం మసీదుకు మైకు సీటును బహుకరణగా అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల మురళి మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు మసీదుకు మైకు అందించడం నిజంగా అభినందించదగ్గ విషయమని ఆయన వేల్పుల మురళిని ప్రత్యేకంగా అభినందించారు. మతసామరస్యానికి మనం అందరం ప్రత్యేకంగా నిలవాలని హిందూ ముస్లింలు భాయి భాయిగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, డాక్టర్ కాపా మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిరేకులలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



కేశంపేట,నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గులాబీ జెండాకు ప్రాణం పోసిన ఆదినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ నాయకులు ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, పేదల సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన సేవలను కొనియాడారు. పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఊపుతూ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ: బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ రూరల్ ఎమ్మెల్యే,ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం కూడా నేడే కాబట్టి వారికి కూడా కేకే కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన 37వ డివిజన్ కార్పొరేటర్ ప్యాట విజయ లక్ష్మి,డివిజన్ అధ్యక్షులు ప్యాట సంతోష్ లకి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మెన్ దాదాన్న గారి విఠల్ రావు,పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,సత్య ప్రకాశ్,సుజిత్ సింగ్,దండు శేఖర్,37వ డివిజన్ కార్పొరేటర్ ప్యాట విజయ లక్ష్మి,ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

### సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్






నేటిశుభోదయ:తలకొండపల్లి:: తలకొండపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ కటికల శేఖర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఆమనగల్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, అమంగ్గల్ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాము, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ పై బి ఆర్ ఎస్ నేతలపై కార్యకర్తలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసులు పెట్టిన ఈ అధికార పార్టీ కి వ్యతిరేకంగా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని, పార్టీ అధికారంలో ఉందని విఆర్ఎస్ నాయకులపై అట్రాసిటీ కేసులు పెట్టినంత మాత్రాన బి ఆర్ఎస్ కార్యకర్తలు భయపడాలని,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మున్సిపల్ చైర్మన్ సాబ్.. ముబారక్..

**కేపీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్..**
**ఘనంగా సన్మానించిన కేపీ తదితర మిత్ర బృందం**
**అగ్గనూరు సేవతో ఆదర్శంగా షాద్ నగర్ - కెపి**
**జర్నలిస్ట్ కేపీనీ సన్మానించిన మున్సిపల్ చైర్మన్..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 17: షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా చరిత్ర ఉన్న అగ్గనురు కుటుంబం నుంచి వచ్చిన అగనూరు బసవేశ్వర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుందని, అత్యున్నత ప్రగతిని గెలుస్తుందని జర్నలిస్ట్ కేపీ అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వర్ జర్నలిస్ట్ కేపీ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికిన కేపీనీ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం కేపీ మాట్లాడుతూ చైర్మన్ గా బస్వం నేతృత్వంలో షాద్ నగర్ మున్సిపాలిటీ లో ప్రతి వార్డుఅభివృద్ధి వైపు పయనిస్తుందని పూర్తిస్థాయిలో నమ్ముతున్నానని అన్నారు. సౌమ్యుడుగా, వివాదారహితుడుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలు అందుకున్న బస్వం ఐదేళ్ల పాలనలో తనదైన ముద్రవేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుగా అతని ప్రయాణానికి పూర్తిస్థాయిలో తన సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వెల్జెర్ల సర్పంచ్ బాబు నాయక్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, జాంగారి రవి, కొత్తపేట ఉస్మాన్, జర్నలిస్టు దంపాల్ సింగ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. కెపి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఘనంగా సన్మానించారు. కుటుంబం సకల సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్ గా జర్నలిస్టులకు నిరంతరం సహకరిస్తానని, అందరి సలహాలు సూచనలతో చైర్మన్ గా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్గనూరు నందు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెద్ద హాస్పిటల్? నిమ్స్ నే

**నిమ్స్ విస్తరణపై సర్కార్ ఫోకస్**
**ఓపీ సేవల నుంచి సర్జరీల దాకా అన్నింటా వృద్ధి**
**ఆ మేరకు గత రెండేండ్లలో భారీగా పెరిగిన ప్రభుత్వ గ్రాంట్లు**
**ఒక్క ఏడాదే రూ.122 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు**
**కొత్తగా 850 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్**
**తాజాగా 125 వెంటిలేటర్లు మంజూరు**
**రూ. 1,698 కోట్లతో విస్తరణ పనులు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: పేదల పెద్ద హాస్పిటల్?గా గుర్తింపు పొందిన నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్సైన్సెస్( నిమ్స్) కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా వైద్యసేవలు అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలతో కొన్ని విభాగాల్లో ఎయిమ్స్ ను మించి సేవలు అందిస్తోంది. రోగుల రద్దీకి తగ్గట్టుగా ప్రభుత్వం కేటాయింపులు పెంచుతోంది. గత రెండేండ్ల గణాంకాలు చూస్తే ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ నిధులు దాదాపు రెట్టింపు అయ్యాయి. తాజాగా నిమ్స్ లో సేవల విస్తరణ కోసం 850 కొత్త పోస్టుల భర్తీకి కసరత్తు ప్రారంభించింది.

### నిమ్స్?కు నిధుల వెల్లువ

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నిమ్స్ కు నిధులు కేటాయిస్తున్నది. 2022-23లో ప్రభుత్వ గ్రాంట్లు, ఇతరత్రా కలిపి రూ. 256 కోట్లు కేటాయించగా, 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి అది రూ. 323 కోట్లకు చేరింది. ఎక్విప్‌మెంట్ గ్రాంట్ ఏకంగా రూ. 15 కోట్ల నుంచి రూ.36 కోట్లకు పెరగడం విశేషం. ఇక సీఎం సహాయ నిధి ద్వారా వచ్చే ఆదాయం 2022-23లో రూ. 29 కోట్లు ఉంటే, ఇప్పుడు అది ఏకంగా రూ. 122 కోట్లకుచేరింది. ఆరోగ్యశ్రీ లిమిట్ను రూ.10 లక్షలకు పెంచడంతో ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే రెవెన్యూ రూ.66 కోట్ల నుంచి రూ.102 కోట్లకు చేరింది. ఈ క్రమంలోనే గత రెండేండ్లలో ఇన్‌పేషెంట్లు 36.6 శాతం, ఓపీ రోగులు 29.3 శాతం పెరిగినట్లు రికార్డులు చెప్తున్నాయి. రెండేండ్ల కింద 24 వేల సర్జరీలు జరిగితే ఇప్పుడు ఏకంగా 37,616 సర్జరీలు జరిగాయి. అంటే సర్జరీల్లో ఏకంగా 56 శాతం వృద్ధి నమోదైంది. అవయవ మార్పిడిలో నిమ్స్ కి తిరుగులేకుండా పోయింది. కిడ్నీ మార్పిడిలో 1,100 ఆపరేషన్లతో రికార్డు సృష్టించగా 90 శాతం ట్రాన్స్‌ప్లాంట్లు పేదలకు ఉచితంగానే (ఆరోగ్యశ్రీ/సీఎంఆర్ఎఫ్ ద్వారా) జరిగాయి.

### హైలెవల్ సౌకర్యాలు

పెరుగుతున్న రోగుల అవసరాల కోసం ప్రభుత్వం తాజాగా 125 కొత్త వెంటిలేటర్లను మంజూరు చేసింది. మరోవైపు రూ.1,698 కోట్లతో చేపట్టిన నిమ్స్ విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే డీ-బ్లాక్ లో 95 శాతం తవ్వకం పనులు పూర్తయ్యాయి. 2026 నాటికి ఈ కొత్త బిల్డింగ్ అందుబాటులోకి వస్తే మరో 2 వేల పడకలు అదనంగా చేరనున్నాయి. మరో వైపు వైద్య సేవల్లో నిమ్స్ దేశంలోనే మొదటి స్థానం దిశగా దూసుకెళ్తోంది. ముఖ్యంగా న్యూరో సర్జరీ విభాగంలో నిమ్స్ పనితీరు అద్భుతంగా ఉందని, ఈ విషయంలో ప్రతిష్టాత్మక ఢిల్లీ ఎయిమ్స్ ను కూడా నిమ్స్ మించిపోయిందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. జటిలమైన బ్రెయిన్ సర్జరీలు, స్పైన్ సర్జరీలను విజయవంతంగా చేస్తూ రికార్డులు సృష్టిస్తోంది. రోబోటిక్ సర్జరీల్లోనూ (100 నుంచి 322కు పెంపు) నిమ్స్ తన మార్క్ చూపిస్తోంది.

### సిబ్బంది కొరతకు చెక్

నిమ్స్‌లో పెరుగుతున్న పేషెంట్ల సంఖ్యకు తగ్గట్టుగా డాక్టర్లు, సిబ్బంది లేరన్న విమర్శలకు చెక్ పెడుతూ ప్రభుత్వం భారీ నియామకాలకు తెరలేపింది. అన్ని డిపార్ట్‌మెంట్లను బలోపేతం చేసే దిశగా 850 పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందులో స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు. ఈ నియామకాలు పూర్తయితే రోగులకు మరింత వేగంగా, నాణ్యమైన వైద్యం అందుతుంది. ముఖ్యంగా ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో సేవల స్థాయి పెరుగుతుంది.

## మక్తగూడ గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెండ్లిమడుగు రాజు గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు,**

షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మక్తగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ కార్యకర్త పెండ్లిమడుగు రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు గులాబీ జెండాలతో,బ్యానర్లతో అలంకరించి ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు.

### సేవా కార్యక్రమాలు

జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు నిరుపేదలకు అన్నదానం నిర్వహించడంతో పాటు,పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు కొందరు విద్యార్థులకు నోటుబుక్స్ స్టేషనరీ సామగ్రి అందజేశారు రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేసి యువతను రక్తదానం చేయాలని ప్రోత్సహించారు.




### నాయకుల సందేశాలు

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెండ్లిమడుగు రాజు గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు ద్వారా తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపిన నాయకుడిగా ఆయనను కొనియాడారు భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మక్తగూడ మాజీ సర్పంచ్ కాట్న రాజు, వార్డు సభ్యులు మూడవ చందర్ నాయక్, పి సుధాకర్ గౌడ్,శ్రీశైలం మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు,

## పెద్దతుపరలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

### దిద్యాల జయమ్మ శ్రీనివాస్.



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 17 (నేటి శుభోదయ):శంషాబాద్ మండల్ పెద్దతుప్ర గ్రామంలోని సదన్ వృద్ధాశ్రమంలో పెద్దతుప్ర బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యములో తెలంగాణ జాతి పిత,తెలంగాణ తొలి ముఖ్య మంత్రి,పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు 72వ పుట్టినరోజు వేడుకలు గణంగా నిర్వహించి కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లుడ బ్రెడ్లు పంపిని చేయడం జరిగిందని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం మండల్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు 5100/-,వార్డ్ సభ్యులు డి నరేష్ 5100/-మొత్తం 10200/- రూపాయలు ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ చేతుల మీధుగ వృద్ధాశ్రమానికి అంధజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శంషాబాద్ మండల్ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు చిల్కమర్రి నరసింహ,మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్,గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్,ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్,వార్డ్ సభ్యులు డి.రాజు,డి నరేష్,ఎన్.చెన్నకేశవ్,ఎన్.అశోక్,గ్రామ అధ్యక్షుడు డి. శశికాంత్,ఉపాధ్యక్షుడు రాజు,సీనియర్ నాయకులు అంకం కుమార్ యాదవ్,రాయపు రెడ్డి,యాగ రెడ్డి,మల్లా రెడ్డి,గోపాల్ నాయక్,డి.గౌతమ్,విజయ్ రెడ్డి,టి.దాస్,అంజయ్య,అజామ్, శ్యామ్, శ్రీశైలం,కృష్ణ,విజయ్,కుమార్,మాజీ ఉపసర్పంచ్ లు,వార్డ్ సభ్యులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో నవగ్రహ హోమం, అన్నదానం



హైదరాబాద్, ఫిబ్రవరి 17, అమావాస్య సందర్భంగా, కోటి రాణి పార్క్ సమీపంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం శాంతి, సమాజ శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులు కోరుతూ పవిత్రమైన నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీతో కలిసి, ఆలయంలో ఉన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రభు బిరాదార్, గోవర్ధన్ లాల్, సునీల్, రవి కుమార్, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ అవస్థి, నరేష్, ప్రముఖ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు, సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.

## శంషాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పట్లలో కార్తీక్ రెడ్డి కేక్ కటింగ్



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 17 (నేటి శుభోదయ): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించి అదే పందాతో భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడంలో ఆయనకు సాటి ఎవ్వరు లేరు అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ జోన్ లో కోన్నమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ లో స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎలక్ట్రిక్ బైక్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వికలాంగులకు ఎలక్ట్రిక్ బైక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

### అంతమొల్ల దయాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 17 ఫిబ్రవరి : బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ నవాబుపేట మండల అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిన మహానేతగా కేసీఆర్ ను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచి, స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమ కెరటంలా ఎగిసిన ఆయన నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. పరిపాలనలోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన ఆయనకు జన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు మండలనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం, జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఆయన ఆశయాల సాధనకై కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫైర్ అవేర్నెస్ కార్యక్రమం ఏర్పటు




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(నేటిశుభోదయ) ఫిబ్రవరి 17.: సిరికొండ మండలం పందిమడుగు, తాటిపల్లి గ్రామంల్లో ఫైర్ అవేర్నెస్ టైగర్ మూమెంట్ గురించి మంగళవారం సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.నర్సింగ్ రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలం అడవి అగ్నికి అహుతి కాకుండా కాపాడలని సిరికొండ రేంజ్ పరిధిలో గల గ్రామాల ప్రజలకు తెలిపారు. సిరిసిల్ల రేంజ్ పరిధిలో టైగర్ సంచరిస్తుండటంతో పక్కనే ఉన్న గ్రామాలకు రావచ్చని సూచించారు.


## ప్రమాదాలు నివారించడంలోనే కాదు సమాజ సేవలో కూడా ముందే

### అగ్నిమాపక శాఖ అధికారి



గుడివాడ, ఫిబ్రవరి 17( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అగ్నిప్రమాదాలను నివారించేందుకు ముందుండే అగ్నిమాపక శాఖ సమాజ సేవ చేసేందుకు ముందుకు వచ్చి పేదలకు నిత్యావసర సరకులు, దుప్పట్లను రాష్ట్ర విపత్తుల శాఖ పంపిణి చేయడం అభినంద నీయం. అగ్నిమాపక సేవల మహా సంచాలకులు పి. వెంకటరమణ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని రైల్వే, బస్సు స్టాండ్ ప్రాంతంలోని పేదలకు, అనాధలకు, అనాధసారణాలయాల్లో నిత్యావసర సరకులు, దుప్పట్లను అందచేశారు. ఈ సందర్భంగా అగ్నిమా పక శాఖ అధికారి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా నిరుపేద, అనాదాశ్రమాలాల్లో నివసించే వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సేవా చేయడం కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ 121.122.123 డివిజన్ లలో ఉన్న పెండింగ్ పనులకు వెంటనే పూర్తి చేయండి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ 121.122.123 డివిజన్స్ పరిధిలో ఉన్న పలు పనులు కాలనీలలో,కొన్ని ఓల్డ్ విలేజెస్ పరిధిలో ఉన్న రోడ్ల సమస్యలు వాటర్,కరెంటు,డ్రైనేజ్ సమస్యలు గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కాలనీలో ఉన్న సమస్యలను వివరించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెబల్ సిటీ,పిరంచెరువు,బైరాగి గూడ,గంధం గూడ రోడ్లన్నీ అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయాలని వివరించడం జరిగిందిన్నారు.ఇంతకుముందు పెండింగ్లో ఉన్న పనులు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.రాబోయే వేసవికాలంలో ప్రతి డివిజన్లో వాటర్ సమస్య రాకుండా చూడాలని పూలపల్లి కృష్ణారెడ్డి వివరించడం జరిగిందన్నారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులకు ఫోన్ ద్వారా చేసి ప్రతి అసంపూర్తి గా వదిలివేసిన పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు.అతి త్వరలో పెండింగ్ వర్క్స్ పూర్తి జరుగుతాయని కోరుకుంటున్న ప్రజలు అలాగే రంజాన్ సందర్భంగా మైనారిటీ సోదరులకు ఏ ఇబ్బంది కలగకుండా మన డివిజన్స్ లో ఉన్న ప్రతి మసీదుల పక్కన ఉన్న రోడ్లు గుంతలు ఏర్పడిన రోడ్లకు మట్టి పోడిచాలని, వీధి దీపాలు వెలగకుంటే వెంటనే అమర్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.ప్రతి రోడ్లో స్పీడ్ బ్రేకర్స్ వేయించాలని,కొన్ని ప్రమాదాలు జరుగుతున్న దాన్ని దృష్టిలో పెట్టుకొని చిన్న చిన్న కాలనీ,పెద్ద రోడ్లు గాని స్పీడ్ బ్రేకర్స్ వేయించాలని తెలిపారు.ప్రతి సమస్యకు పరిష్కారం పెడతాను అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో బిసి సెల్ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిహెచ్ఎంసి 121.122.123.డివిజన్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఖేడ్ సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ నాగేష్ కూమార్ షేట్కార్

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ఖేడ్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం

అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై చర్చ



నారాయణఖేడ్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన నాగేష్ కూమార్ షేట్కార్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ భేటీలో మున్సిపాలిటీ అభివృద్ధి, పట్టణంలోని ప్రాధాన్య సమస్యల పరిష్కారం,మౌలిక వసతుల మెరుగుదల,పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై చర్చ జరిగింది. ప్రజల ఆశలు, నెరవేర్చేందుకు పరిపాలన మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందిస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ నాగేష్ కూమార్ షేట్కార్ మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పాలన అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.ఖేడ్ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యాలయంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో మంగళవారం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షేట్కార్, ఖేడ్ పట్టణ అధ్యక్షులు: నాగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ సర్పంచులు సంగప్ప, పండరి, నాయకులు లక్ష్మణ్ రావు, ఉబేద్, మల్గొండ, కొమ్ము శేఖర్, మిట్టు, సత్యం చారి, దుర్గయ్య, ఈశ్వర్, జవీద్, దస్తగిరి, రాములు, ఇమ్రాన్, రవి, రామ్ బాబు, సాయిలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఖేడ్ లో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న హిజ్రాలు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ లో హిజ్రాలా ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. ఖేడ్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఏదైనా శుభకార్యం జరిగితే చాలు 10 వేల నుండి 20 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ కార్యక్రమ నిర్వాహకులు అంత ఇచ్చుకోలేము అని అంటే హంగామా సృష్టిస్తున్నారు.అడిగినంత ఇవ్వకపోతే శాపాలు పెట్టడం,అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.ఈ మధ్య కొత్త ట్రెండు తో వసూళ్లకు పాల్పడుతున్నారు. ఖేడ్ పట్టణం, కంగ్టి,అంత్వార్, బీదర్ కు వెళ్లే దారులలో రోడ్డు మీద వచ్చిపోయే వాహనాలకు అడ్డంగా నిలబడి,వాహనాలను ఆపి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే బూతులు తిడుతూ, గొడవలు చేస్తున్నారు.వారికి పోలీసులు మందలించిన వారి తీరులో ఏమాత్రం మార్పు రావడం లేదు.ద్విచక్ర వాహనాలపై రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలు భయపడుతున్నారు.



## కెసిఆర్ చల్లగా ఉండాలని తుల్జా భవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజలు:బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరి నరేందర్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాంతియుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కాకుండా అదే పందాలతో భారతదేశ చరిత్ర పటంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని శంషాబాద్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు,త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరి నరేందర్ కొనియాడారు.అనంతరం కేసిఆర్ జన్మదినని పురస్కరించుకొని ఏళ్ల-వేళల ఆయురు ఆరోగ్యలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ తుల్జాపూర్ భవాని మాత ఆలయనికి వెళ్లిన మడపతి పరమేశ్వరి నరేందర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జిల్లాలో ఉద్యానవన సాగు విస్తరణ లక్ష్యాలను సాధించాలి

ఏపి ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు, ఈ-పంటనమోదు ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలి

పనులలో ప్రగతి చూపని అధికారులపై చర్యలు

వ్యవసాయ, అనుబందరంగాల లక్ష్యాల ప్రగతిపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్



ఏలూరు, నేటి శుభోదయ ::: జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా సాగు విస్తరణ లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి వ్యవసాయ, అనుబందరంగాల లక్ష్యాల ప్రగతిపై మంగళవారం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణానికి అదనంగా నిర్దేశించిన 15 వేల 847 హెక్టార్లలో ఆయిల్ పామ్, కొబ్బరి, కోకో వంటి ఉద్యానవన పంటలు సాగు విస్తరణ లక్షలలో 12 వేల 322 హెక్టార్లలో మాత్రమే సాగు విస్తరణ పూర్తి అయిందని, వీటిలో 13 వేల 700 హెక్టార్లలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తరణకుగాను ఇంతవరకు 10 వేల 544 హెక్టార్లు మాత్రమే పూర్తి అయిందని, ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులను ప్రోత్సహించి మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్, వ్యవసాయ, ఉద్యానవన, తదితర ప్రాధాన్యతా రంగాల రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకునేలా జిల్లాలోని ప్రతీ సేవా కేంద్రం వద్ద ప్రభుత్వ ప్రోత్సాహకాలు తెలిపే వివరాలను ప్రదర్శించాలన్నారు. జిల్లాలో కోకో నాణ్యతను పెంచేలా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు రైతులకు అవగాహన కలిగించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో మైక్రో ఇరిగేషన్ కార్యక్రమంలో భాగంగా డ్రిప్, స్ప్రింకలర్లు 8500 హెక్టార్లలో ఏర్పాటు లక్ష్యానికిగాను 6268 హెక్టార్లలో మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పథకంపై రైతులకు మరింత అవగాహన కలిగించి, వారు డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని, ఎరువుల పంపిణీ, లభ్యత, నిల్వ తదితర వివరాలను జిలాల్లోని రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద నోటీసు బోర్డులో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపి ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు, ఈ-పంటనమోదు ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రామ్మోహన్, వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా కదం తొక్కిన కలం కార్మికులు

## సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన





హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళ వారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక




అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రం లోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ.. కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగా రావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు దప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్, మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి, ఖమ్మం జిల్లా నాయకులు అర్వపల్లి నగేష్, వెలుగోటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## అంగరంగ వైభవంగా నేరేడ్మెట్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

అన్నదానం, కేక్ కట్టింగ్తో పండుగ వాతావరణం.....



నేరేడ్ మెట్, ఫిబ్రవరి 17:(**నేటి శుభోదయ**): కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నేరేడ్మెట్ కేశవ్నగర్ చౌరస్తా, ఓల్డ్ పీఎస్ చౌరస్తా ప్రాంతాల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నాయకత్వం వహించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 900 మందికి పైగా భక్తులు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదం వడ్డించారు. ప్రజలతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన సేవలను కొనియాడారు. మల్కాజ్గిరి పరిసర ప్రాంతాలు కేసీఆర్పై అభిమానంతో నిండిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమం ముగిసింది. బలరాం నగర్ డివిజన్ నాయకులు హేమంత్ పటేల్, సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయినాథ్ బంటి, శ్రీధర్ గౌడ్ మాధవ్, చింటూ, నిఖిల్, పంజా శ్రీకాంత్ యాదవ్, సాయి జావిద్ శ్రీనాథ్, విక్కీ గౌడ్, లింగం, అరుణ్ కుమార్, రెబ వాసు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మల్కాజిగిరి చౌరస్తా లో బంగారు తెలంగాణ సాధించిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరిలో మాజీ కార్పొరేటర్

నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు......



మల్కాజిగిరి, ఫిబ్రవరి 17:(**నేటి శుభోదయ**): తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బంగారు తెలంగాణ సాధనకు పునాది వేసిన నాయకుడిగా కేసీఆర్ సేవలను స్మరించుకుంటూ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కేసీఆర్ చూపిన దూరదృష్టి నాయకత్వాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదినాన్ని పండుగలా జరుపుకున్నారు. కార్యక్రమంలో పరశురాం రెడ్డి, వెంకన్న, నర్సింగ్ రావు, ముర్గేష్, రాము యాదవ్, చిన్న యాదవ్, సైదులు, ఖలీల్, పి. శ్రీనివాస్, సతీష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, జనార్ధన్, నవీన్, కుమార్, ఉపేందర్, రాములు, నక్క శ్రీకాంత్, సూరి, మల్లేష్, నర్సింగ్, బాబు, వేణు యాదవ్, రజని గౌడ్, లంబూ సాయి, సాయి, కోటేశ్వర, విక్రమ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పిట్ల శ్రీనివాస్, లింగమన్, జ్ఞానేశ్వర్, ప్రదీప్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఇబ్రహీం, అనిల్ గౌడ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 'యలమందల' ఆపన్నహస్తం

నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, 2వేలు నగదు

పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం, 1వ డివిజన్ కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం జరిగి కాలు ఇంఫెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో



మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యంతో పాటు 2వేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాన్ని ఆదుకున్న విషయం గ్రామమంతా చర్చిని అంశంగా మారింది. మానవత్వం ఇంకా బ్రతికే ఉంది. మంచి మనసులు మన మధ్యనే ఉన్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కనీసం బంధువులు కూడా ఇటువంటి సహాయాన్ని అందించరని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బనపల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పద్మకు జోహార్లు అర్పించిన సిఐటియు ప్రజా సంఘాల నాయకులు...



మంథని,ఫిబ్రవరి-17 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలానికి చెందిన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికురాలు పోతుల పద్మ అకాల మరణం చెందగా సిఐటియు ప్రజాసంఘాల నాయకులు ఆమె మృతదేహానికి సిఐటియు ఎర్రజెండా కప్పి ఘనంగా జోహార్లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఆర్థికంగా నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాన్ని ప్రభుత్వము ఆర్థికంగా ఆదుకోని వారి కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.సురేష్ సిఐటియు నాయకులు శ్రీకాంత్,శంకరమ్మ ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.....

## గౌతమ్‌నగర్‌లో సేవా కార్యక్రమాలు ప్రారంభం

## హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజ్గిరి, ఫిబ్రవరి 17:(**నేటి శుభోదయ**): తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గౌతమ్‌నగర్ డివిజన్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేసీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చూపిన దూరదృష్టి, సంక్షేమ పాలనను కొనియాడారు. జన్మదిన వేడుకలతో పాటు ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను మాజీ కార్పొరేటర్ మేకల సునీత సొంత నిధులతో ప్రారంభించారు. మీ సేవ కేంద్రం ద్వారా కొత్త లేబర్ కార్డులు, రేషన్ కార్డుల మంజూరు, అంతర్ కుల వివాహం చేసుకున్న వారికి అవసరమైన పత్రాల ఏర్పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం కింద 59 సంవత్సరాల లోపు భర్త మరణించిన కుటుంబాలకు రూ.20,000 ఆర్థిక సాయం ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అందజేయబడుతుందని వివరించారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ, మహాలక్ష్మి పథకం కింద రూ.500 సహాయం, ఆసరా పథకం కింద 60 సంవత్సరాలు దాటిన వారికి సీనియర్ సిటిజన్ కార్డు జీహెచ్ఎంసీ కార్యాలయం ద్వారా మంజూరు చేయబడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమాలు గౌతమ్‌నగర్ డివిజన్‌లో సుమారు నాలుగు నుంచి ఐదు రోజులపాటు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కోర్టు ఆదేశానుసారమే,భూదాన భూముల్లో పేదల ఇళ్లు

## న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి

## పోలీసుల జోక్యం మానుకోవాలి

## ఇళ్లస్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి

## జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి




ఖమ్మం, నేటి శుభోదయ ::: కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించబడిందని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటుందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు పోలీసులు ఒత్తిడి చేసి పేదలను వెళ్లగొట్టాలని చూస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. భూదాన భూములను అమ్మే హక్కు, కొనే హక్కు ఎవరికీ లేవని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(నేటి శుభోదయ):తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (టిఆర్ఎస్ ఎంఎ),రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక క్రీడల బహుమతుల ప్రధానోత్సవం 2025-26"కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలను తిలకించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.క్రీడల వల్ల విద్యార్థుల్లో జట్టుకట్టే తత్వం,నాయకత్వ లక్షణాలు,ఓటమిని స్వీకరించే ధైర్యం అలవడతాయని ఆయన తెలిపారు.టిఆర్ఎస్ ఎంఎ సంస్థ విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మెడల్స్,ప్రశంసా పత్రాలను అందజేశారు.క్రీడల్లో రాణించిన విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు,రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎంఎ సంఘం ప్రతినిధులు,పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# సన్న వడ్లకు సంబంధించి 64 వేల మంది రైతులకు బోనస్ చెల్లింపు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్య కొనుగోలులో మద్దతు ధర తో పాటు సన్న వడ్లకు క్వింటాలు కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను 64 వేల 93 మంది రైతులకు 175 కోట్ల 69 లక్షల రూపాయలు సన్న వడ్లకు బోనస్ క్రింద వారి వారి ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు

## సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలకవర్గం ముందుండాలి

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేయండి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అడ్డా అనే నానుడిని మరోసారి నిరూపించి మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వార్డు కౌన్సిలర్లకు అభినందనలు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు లు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సమస్యను తెలుసు కోవాలి సమస్యలకు పరిష్కారంలో ముందుండాలన్నారు. రాజకీయాల కతీతంగా ప్రతీ ఒక్కరి సమస్య విని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం అని అన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది అని పేర్కొ న్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదు. ఇది అందరి సమష్టి విజయం అని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కౌన్సిలర్ లు గా సేవ చేయడం గొప్పగా అవకాశంగా భావించాలని, మీ వార్డు లో చేసే అభివృద్ధి కలకాలం గుర్తుండి పోవాలన్నారు. మనం గెలిచింది ఈ ప్రాంతాన్ని బాగు చేయడం కోసం, కాలనీలను అభివృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం పొందడం కోసం అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరవేయాల్సిన భాధ్యత మున్సిపల్ కౌన్సలర్ గా ఎన్నికై న ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా మున్ముందు జరగబోయే ఎం పీ టి సి, జెడ్ పి టి సి ఎన్నికలు త్వరలో వస్తాయని అందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ ముఖ్య నాయకులు సన్నద్ధం కావాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ఠ పరుస్తూ అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పత్రికా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు , నగర కాంగ్రెస్ నాయకులు కోసూరి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# "బంగారు మశమ్మ ఆలయ ఆవరణలో నూతన బోరు వేయించిన జగ్గారి సుధాకర్ రెడ్డి

## బంగారు మశమ్మ ఆలయంలో నూతన బోరు ప్రారంభం




వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో ఉన్న బంగారు మశమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన బోరును ఏర్పాటు చేశారు. బంగారు మశమ్మ టెంపుల్ ట్రస్ట్ అధినేత జగ్గారి సుధాకర్ రెడ్డి ఈ బోరును వేయించారు.ఆలయ అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత లక్ష్యంగా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో, వారికి తాగునీరు మరియు ఇతర అవసరాలకు నీటి కొరత లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.బోరు వేయించిన అనంతరం దాదాపు 4 ఇంచుల నీరు లభించిందని ట్రస్ట్ అధినేత తెలిపారు. ఈ నూతన బోరు ద్వారా ఆలయ ప్రాంగణంలో మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులు సులభంగా సాగనున్నాయని, భక్తులకు నీటి సౌకర్యం మరింత మెరుగవుతుందని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు జగ్గారి సుధాకర్ రెడ్డి గారి సేవాభావాన్ని కొనియాడుతూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్

## 28, 30 ,32 వార్డుల కౌన్సిలర్లకు ఘన సన్మానం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీరామసాయ బృందావన్ కాలనీలో 28, 30, 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు ,దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అలాగే దండి సురేష్ దంపతులను పూలమాలలు వేసి, సెలవులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారం ఉన్న లేకున్నప్పటికీ ఈ ప్రాంతాన్ని సిపిఐ పార్టీ అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో ప్రజల వాయిస్ను వినిపించే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ముమ్మందు కూడా డివిజన్లో అభివృద్ధి తో పాటు ప్రజల తలలో నాలుకగా సిపిఐ పార్టీ కౌన్సిలర్లు నిరంతర శ్రామికులుగా సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు టీవీ రెడ్డి, అయ్యగారు, గుడివాడ శ్రీను, సాయి, వెంకట్ రెడ్డి, అంజయ్య, నాగమణి మేడం, సారధి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్ వైజర్ టి.వి. నాగ ప్రసాద్ మనిలో ఆరోగ్య కార్యకర్త, షేక్ మీరాని, ఆశా, తదితర వైద్య సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయుల అద్యక్షతని అవగాహనా కార్య క్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 197 నుంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులకు హెల్త్ సూపర్ వైజర్ మాట్లాడుతూ.... ప్రతిరోజు దినచర్యలో భాగంగా భోజనానికి ముందు తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుగు కోవాలన్నారు.చేతులకు గోర్లు పెంచుకోవడం వలన నులిపురుగులు వాటితో తినే ఆహరంతో నాయనికి చేరి చిన్న పేగు ద్వారా గుడ్డు పెట్టి కొన్ని రకాల వ్యాధులు సంక్రమ స్తాయని తెలియజేస్తారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఈ అవగాహన కార్యక్రమశీలోని అంశాలను మీ మీ ఇళ్ల వద్ద పెద్దలకు కూడా వివరించాలని, పరిసరాలతో పాటుగా శారీరక పరిశుభ్రత పాటించే జాగ్రత్తలు తెలియజేయాలని విజ్ఞప్తి చేసారు.

# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి ఫిబ్రవరి - 17, నేటి శుభోదయ: ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సదాశివపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కెసిఆర్ జన్మదిన వేడుకలు



సదాశివపేట ఫిబ్రవరి 17 నేటి శుభోదయ ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింత సాయినాథ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ రేనని కొనియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కేసీఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని చింత సాయినాథ్ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్. చింత గోపాల్. పెద్ద నరసింహ గౌడ్. శ్రీధర్ రెడ్డి. చిల మల్లన్న. సోము. విజయ్. కోడూరి అంజయ్య. దిడ్డిగ నాగేష్. లతీఫ్ .వీరేశం. ఆకుల శివకుమార్ .సున్నం కిరణ్. కాజా .భవాని శ్రీను. రాజు. ఫన్నీ కృష్ణ . అక్బర్ భాయ్. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధల మధ్య శ్రీ మహాలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పరిధిలోని కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని దర్శించిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### అర్ద సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్



వికారాబాద్ మున్సిపల్ 2026 సాధారణ ఎన్నికల్లో అనంతగిరిపల్లి 10వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా మూడోసారి విజయం సాధించడం నాకు ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. అనంతరం వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం నా వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, ఇది కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక. ఈ విజయాల్లో ప్రతి ఒక్కరి ఆశీస్సులు, సహకారం, ప్రోత్సాహం నాకు బలాన్నిచ్చాయి. ఈ సందర్భంలో నన్ను ప్రత్యక్షంగా, పరోక్షంగా, అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమయాభావం కారణంగా కొంతమందితో వ్యక్తిగతంగా మాట్లాడలేకపోయాను. దయచేసి పెద్దమనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. మీ అందరి అనురాగం, ఆప్యాయత, ప్రేమాభిమానాలు నాపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ, ప్రజల సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తానని

## నూతన పాలకవర్గానికి ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనసన్మానం



గజ్వేల్ నియోజకవర్గం 17 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ లో నూతన ఎన్నికైనా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందాన రవీందర్, ఒకటవ వార్డు కౌన్సిలర్ కప్పు మమత, ఆరవ వార్డు కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ లకు గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో భాగంగా గెలిచిన జాలిగామ నాలుగవ వార్డు మెంబర్ మంకిడి కరుణాకర్, గిరిపల్లి గ్రామంలో ఐదు, ఆరు వార్డులలో గెలిచిన బండారి రేణుక - ప్రవీణ్ లకు సన్మానం చేసిన అనంతరం ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు మాట్లాడుతూ నూతనంగా కొలువుదీరిన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాసేవలో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల కమిటీ పాలకవర్గం, సభ్యులు, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ: భారత రాష్ట్ర సమితి అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం ఎర్రవల్లి నివాసంలో జీవన్ రెడ్డి కేసీఆర్ కి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ ని శాలువాతో సత్కరించి,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,తెలంగాణ ప్రజల కోసం ఆయన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల కాడి సూర్యం ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 17 (నేటి శుభోదయ):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మంగళవారం అరాంఘర్ చౌరస్తా జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సీనియర్ ఉద్యమకారుడు బిఆర్ఎస్ నాయకులు ఎడ్లకాడి సూర్యం,పోయిల జీవన్దాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కోఆప్షన్ సభ్యులు కొలన్ సుభాష్ రెడ్డి,పలు డివిజన్ల అధ్యక్షులు ఎస్.వెంకటేష్,పోరెడ్డి ధర్మారెడ్డి,వనం శ్రీరామ్ రెడ్డి,చేట్టి గారి నరేందర్ రావు,ఎర్రోళ్ల యాదయ్య,తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమా రెడ్డి,భంగి శ్రీనివాస్,పాశం నరేందర్ రెడ్డి,మహేష్,సుబ్బారావు, దుర్గేష్, రాముయాదవ్,రాజేష్ యాదవ్,చిత్తారి,నవీన్,దేవదాస్,రాజు గౌడ్,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు..

### ప్రముఖుల, శుభాకాంక్షలు,అభినందనల వెల్లువ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైన్ సెక్రెటరీ హరికృష్ణ చారి బృందం.తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ దంపతుల వివాహ శుభ దిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి తన మిత్రులతో సహా వెళ్లి బేరి రామచంద్ర యాదవ్ ని శాలువాతో పూల దండలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా శుభంగా లాభంగా సంతోషంగా జీవితం గడపాలని భగవంతుని ప్రార్థిస్తూ కలవడం జరిగింది వివాహం రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హరికృష్ణ చారి తో పాటు మనోజ్ కుమార్ రాధాకృష్ణ, గోపికృష్ణ, భాను ప్రకాష్, మిగతా మిత్రులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

### మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ : పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ,మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు,విధులు,బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు.ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని,గ్రామాలలో సమర్థవంతమైన పాలనను



అందిస్తూ రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని హితవు పలికారు.గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా,గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించుకోవాలని,ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు,విధులను సక్రమంగా వినియోగిస్తూ,అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.ప్రజల అవసరాలను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు,పారిశుధ్యం,రహదారులు, విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలలు,కస్తుర్బా గాంధి విద్యాలయాలు ,రెసిడెన్షియల్ స్కూల్స్,అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ,ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు.గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు.ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని,గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు.పన్నులు,ఇతర స్థానిక వనరులద్వారాసమకూరేఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని,వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు.సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు.అంతేకాకుండా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు.శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని,గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు,ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు,ఆయా గ్రామాల మహిళా సర్పంచులు,మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి

### గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గం దీక్ష

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కలుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం ఫిబ్రవరి 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుంది. ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్రంలోని గీత కార్మికులందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో మనకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుంది. గత సంవత్సరం మనకు బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు. అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు. ఇది పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు. 850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి కి, అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాం. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు కూడా చేశాం . 2025 నవంబర్ 28వ తేదీన వేలాదిమంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం అయినా ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచి మన హక్కులు సాధించేందుకు రాష్ట్ర నాయకత్వం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుంది. ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ బాపు, మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు..

### శేరిలింగంపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహణ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్



నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, వాలా హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ ఇంచార్జ్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్, బాలా గౌడ్, రవిసాగర్, అశోక్ సాగర్, చారి, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని రవియాదవ్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల కృషి ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.

## ఖమ్మంలో "డిమాండ్స్ డే" పాటించిన ఆర్టీసీ ఉద్యోగులు

### హైదరాబాద్ లో మెకానిక్ లను డ్రైవర్,కండక్టర్లు గా రీ-క్యాటగిరైజేషన్ ప్రతిపాదన విరమించుకోవాలి

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఆర్టీసీలో విద్యుత్తు బస్సుల ప్రవేశం ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ఆటంకంగా మారుతోంది.తాజాగా హైదరాబాద్ రీజియన్ లో విద్యుత్ బస్సులు రావడం వలన 65 మంది మెకానిక్ స్టాఫ్ అదనంగా ఉన్నారని వారు కండక్టర్,డ్రైవర్ లుగా పోవాలని వారి నుండి అంగీకారం కోరుతూ యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చారు.త్వరలో ఈ ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ప్రమాదం పొంచివుంది అనేది ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆందోళనగా ఉంది. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర వ్యాప్త "డిమాండ్స్ డే"లో భాగంగా ఖమ్మం డిపో వద్ద డిపో కమిటీ ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కేనాయుడు) డిపో కమిటీ సహాయ కార్యదర్శి మద్దెల బాబు ల ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు బ్యాడ్జీలు ధరించి డిమాండ్స్ డే పాటించారు. మంగళవారం ఉదయం మొదటి షిఫ్టు నుండి ప్రారంభమైన డిమాండ్స్ డే కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్ డబ్ల్యూ ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్ పాల్గొని ప్రసంగిస్తూ ఆర్టీసీలో విద్యుత్ బస్సుల ప్రవేశంతో రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడినట్లుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్ రీజియన్ లో ఎక్కువగా ఉన్నారని మెకానిక్ ఉద్యోగులను రీ కేటగిరజేషన్ చేయడానికి ఉద్యోగుల నుండి అంగీకారం కోరటం సహేతుకం కాదని,వెంటనే యాజమాన్యం రీకేటగిరైజేషన్ ప్రతిపాదనలను విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ రీజియన్ లో మెకానిక్ రీ క్యాటగిరైజేషన్ ఆపాలని,విద్యుత్ బస్ ల విధానాన్ని ఆర్టీసీలకు అనుగుణంగా మార్చాలని,విద్యుత్ బస్ ల కొనుగోలు కు రాష్ట్ర బడ్జెట్ లో ఆర్టీసీకి నిధులు కేటాయించాలని, విద్యుత్ బస్సులు ఆర్టీసీ కే ఇచ్చి నడిపించాలని, ఖర్చు కు ఆదాయానికి మధ్య వచ్చే వయబిలిటీ గ్యాప్ ఫండ్ ను ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించాలని, ఆర్టీసీ కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులు డిమాండ్స్ డే సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శంకర్,బుగ్గవీటి లింగమూర్తి, మాధవి,సంధ్యారాణి,భాగ్యలక్ష్మి కాంతారావు, షేక్ మస్తాన్,నూనావత్ సైదులు,వెంకన్న,మంగతాయి,లక్ష్మి కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మీ జననం తెలంగాణ జన్మ కారణం కారణజన్ముడా కలకాలం వర్ధిల్లు కెసిఆర్:వెంకటేష్



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 17 (నేటి శుభోదయ):మీ జననం తెలంగాణ జన్మ కారణం కారణజన్ముడా కలకాలం వర్ధిల్లు" అంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ లో తెలంగాణ జాతిపిత,..తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి కేక కట్ చేసి వందలాది నిరుపేదలకు రోజువారి కూలీలకు కార్మికులకు పాదాచారులకు కడుపునిండా అన్నము పెట్టి పండ్లు పంచి తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఉమ్మడి మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..అది ఒక వ్యక్తి కథ కాదు...అది కోట్ల తెలంగాణ గుండెల ధ్వని. ఎండలో నడిచిన అడుగులు...కళ్లలో దాచుకున్న కలలు...గొంతు చిట్లినా ఆగని గర్జన..ప్రతి సభలో ఆయన మాట ఒక్కటే.."ఈ నేలకి న్యాయం జరగాలి!" అనే దృఢ సంకల్పం కేసీఆర్ గారిది అని వెంకటేష్ కొనియాడారు.రోజువారి కూలీలు కార్మికులు వాదాచార్యులు అక్కడే వేసిన స్టేజి వద్ద సౌండ్ బాక్స్ లలో పాటను వింటూ యధిలో యాదికొస్తున్నావు సారు ముళ్లెప్పుడు వస్తావు కేసీఆరు అనే పాట వింటూ కాంగ్రెస్ గవర్నమెంట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూషిస్తూ కన్నీరు మున్నీరయ్యారు వారిని చూసి అక్కడికి వచ్చిన వారంతా కంటతడి పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్,లక్ష్మీ రాజ్,రాము యాదవ్,రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్, గుమ్మడి కుమార్,ఈర్లపల్లి ప్రవీణ్,జి రాజు,భాస్కర్ నేత,అరుణ రెడ్డి,బాల్ రాజ్ యాదవ్,ఉప్పల్ శీను,సునీల్, మల్లేష్ నేత,వెంకటరమణ,ఈశ్వర్,నరేష్,యోగి,ప్రవీణ్,సన్నీ,పోతురాజు రమేష్,బొంబాయి రవి,చిరంజీవి,సురేష్ ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్,నరేష్ యాదవ్, మహేష్ నేత,బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీంగల్ మున్సిపల్ నూతన సారథులకు సేవాలాల్ సంఘం ఘన సన్మానం



నిజామాబాద్ జిల్లా ?భీంగల్ మున్సిపాలిటీ(నేటిశుభోదయ)ఫిబ్రవరి 17.: భీంగల్ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన బోదిరె నాగలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శాంతిలత, మరియు 11వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన సంగ్య నాయకులను భీంగల్ సేవలాల్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగ సన్మానించారు. మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, బాధ్యతలు చేపట్టిన అనంతరం తమను కలవడానికి వచ్చిన నాయకులకు సంఘం ప్రతినిధులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సేవలాల్ సంఘం అధ్యక్షులు భూక్యా లింబాద్రి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మహిళ నాయకత్వం కీలకంగా మారుతుందని, బోదిరె నాగలక్ష్మి నాయకత్వంలో భీంగల్ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరె నాగలక్ష్మి మాట్లాడుతు, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు మరియు ఈ గౌరవన్ని అందించిన సేవలాల్ సంఘనికి కృతజ్ఞతలు తెలిపారు. కుల మతలకు అతీతంగా పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు. వైస్ చైర్‌పర్సన్ శాంతి లత గారు మరియు కౌన్సిలర్ సంగ్య లక్ష్మి మాట్లాడుతు వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో సేవలాల్ సంఘం ముఖ్య నాయకులు గుగులోత్ సురేష్, బోడ అరుణ్, భూక్య లింబాద్రి, స్థానిక ప్రముఖులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.



# తెలంగాణ జాతిపిత, అపరభగీరథుడు, మాజీ సీఎం చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: మంగళవారం రోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో తెలంగాణ జాతి పిత, అపర భగీరథుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

## మంత్రి తుమ్మల సహకారంతో 46 డివిజన్లో లింక్ రోడ్లు నిర్మాణం

### కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో 46 డివిజన్లో ప్రజా అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి కొనసాగుతుందని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ తెలిపారు. మంగళవారం జూబ్లీపురలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో రాజీపడకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూబ్లీ పుర నుంచి సారధినగర్ లింకు రోడ్డు ఇటీవల పూర్తికాగా, ఈరోజు జూబ్లీ పుర లోని రెండు ప్రధాన వీధులను అనుసంధానం చేస్తూ కాల్వ పై స్లాబ్ వేస్తూ రోడ్డు వేయించడం జరుగుతుందని వారు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇల్లు కూలిపోయిన వారికి ప్రభుత్వం తరపున పునరావాసం కల్పించడం జరిగిందని వారు తెలిపారు. రానున్న కాలంలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా మంత్రి తుమ్మల సహకారంతో యువనాయకులు తుమ్మల యుగంధర్ నాయకత్వంలో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాణాల లక్ష్మణ్, గోనెల రవిశంకర్, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు, కొత్తపల్లి రాజు, తుపాకుల నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, ఫిబ్రవరి 17 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ) ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. ప్రతి మంగళవారం గన్నవరం పార్టీ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గన్నవరంలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఆయన, తక్షణమే పరిష్కరించగలిగే అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ.21,69,288 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సాయాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని పేర్కొన్నారు.రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్న, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, విజయవాడ రూరల్ మండల్ టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవికుమార్, పుట్టా సురేష్, మేడేపల్లి రమ, కుందేటి చంద్రశేఖర్, బొప్పన హరికృష్ణ, జనసేన పార్టీ నాయకులు చిమట రవి వర్మ, మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణికొండ క్వార్టర్స్ లో మంజీరా లైన్ పగలడంతో అపార్ట్మెంట్ లోకి నీరు



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 17 (నేటి శుభోదయ):మణికొండ డివిజన్ లో అధిక ఒత్తిడితో పైప్ లైన్ పగిలిపోయి మణికొండ క్వార్టర్స్ వద్ద రాత్రి 2:30 గంటలకు సింగూర్ వాటర్ లైన్ పగిలి పోవడం వల్ల పలు అపార్ట్మెంట్ లోని సెల్లార్లోకి తాగు నీరు చేరుకొని నిండుపోయినది.అపార్ట్మెంట్ వాచ్మెన్ రూమ్ లోకి నీరు చేరుకోవడంతో వస్తువులన్నీ నీటిలోనే మునిగిపోయన్నారు.వాచ్మెన్ లకు తమ వంతు సహాయం చేయవలసిందిగా మణికొండ డివిజన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు.ఈ పైప్ లైన్ వేసి సుమారుగా 30 సంవత్సరాలు దాటిపోయింది కనుక కొత్త పైప్ లైన్ వేయవలసిందిగా జలమండలి అధికారులను కోరడం జరిగింది.అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తొందరగా లీకేజీని పూర్తి చేసి మంచినీటి సరఫరా కొనసాగించవలసిందిగా కోరడం జరిగింది.మణికొండ డి విజన్ సిబ్బంది,జలమండలి అధికారులు పనులు దగ్గర ఉండి పరిశీలించడం జరిగిందిహైడ్రా సిబ్బంది స్పందిస్తూ అపార్ట్మెంట్ సెల్లార్ లోని నీటిని బయటికి పంపించేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండ కల్లా నరేందర్ రెడ్డి,బి రవి కాంత్ రెడ్డి,సి బీరప్ప,శివరాం రెడ్డి,వినోద్,బి శివ కుమార్,గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,కొమ్ము శీను తదితరులు పనులను పరిశీలించడం జరిగిందన్నారు.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక

### హాజరైన మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

### హాజరైన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాదారం నరసింహా గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 17: షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం పరిధిలో తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. టి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర సాధన నుండి సంక్షేమ పథకాల అమలు వరకు ఆయన చూపిన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, మాధవి గోపాల్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్, తీగాపూర్ గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి, మండే కృష్ణయ్య గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య పెండ్లి మడుగు రాజు గౌడ్ సిటీ కేబుల్ వెంకటేష్, కొండ రెడ్డి విష్ణుమూర్తి, రవి నాయక్, బోర్వెల్ బండి శ్రావణ్, సత్యనారాయణ, జంగగల శివకుమార్ వివిధ గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోండి.పి డి ఎస్ యు వినతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని,విద్యార్థుల మీద ప్రిన్సిపల్ ల్లు,సంబంధిత అధికారులు చేస్తున్న వసూళ్లపై,ఆర్థిక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాంపాటి పృథ్వీ,ఎస్.అనిల్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ లు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఆఫీసులో రాష్ట్ర సహాయ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నిజామబాద్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కర్క గణేష్ మాట్లాడుతూ..నిజామబాద్ జిల్లాలోని చాలావరకు గురుకులాల్లో (ఐసిటి)కంప్యూటర్ టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధించకుండా ఆఫీసు కార్యకలాపాలలో నిరంతరం కొనసాగడం విద్యార్థులకు అకాడమిక్ పరంగా నష్టదాయకమన్నారు.గురుకులాల్లో ఒక ఉద్యోగానికి రెండు వేతనాలు తీసుకుంటున్నవారు ఉన్నారని తెలిపారు.కొంతమంది ప్రిన్సిపల్ ల్లు ఒక్కొక్క విద్యార్థి నుండి దాదాపు 500 రూపాయలు చాలా కార్యక్రమాలకు వసూలు చేశారని తెలిపారు.జోనల్ 2 కేంద్రంగా అక్రమ నియామకాలు ఆర్థిక లావాదేవులు జరిగాయన్నారు.రాష్ట్ర హెడ్ ఆఫీస్ కు తెలియకుండా జోన్ 2 ఆఫీసులో జీవోలను సైతం అతిక్రమించారన్నారు.విద్యార్థుల నుండి చార్జింగ్ లైట్స్,డోర్ తాళాలు,గోడ గడియారాల,నల్ల టాపుల కొరకు,ఆగస్టు15 పర్యటన సందర్భంగా ఫరేడ్ గ్రౌండ్,ఇలా ఒక్కో సందర్భంలో ఒక్కో విధంగా ఇలా అనేక సందర్భాలలో ఒక్కో విద్యార్థి నుండి దాదాపు 100 నుండి 600 రూపాయలు వరకు కంజర ప్రిన్సిపాల్ వసూలు చేయడం దుర్మార్గమన్నారు.ప్రభుత్వం నుండి వచ్చిన కాస్మెటిక్,వాషింగ్ చార్జీలను అప్పనంగా తింటున్నారని



కారణంతో విద్యార్థులకు బ్యాంకులో డబ్బు జమ చేయడం కానీ ఇక్కడ పనిచేసే ప్రిన్సిపల్ సీనియర్,జూనియర్ వైస్ ప్రిన్సిపల్,పిడి వీరికి సహకరించే కొందరు రెగ్యులర్ ఉద్యోగుల సహకారంతో విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బందులు చేస్తూ,బ్యాంకు ఖాతాలకు కూడా డబ్బులు తీసుకుంటూ సైడ్ ఇన్కమ్ ను పొందుతున్నారన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతోని మాట్లాడడానికి ఏదైనా లోపాలు ఉంటే హెడ్ ఆఫీస్ కి తెలియజేయడానికి విద్యార్థులకు కల్పించిన ఫోన్ స్కేల్లో కూడా విద్యార్థులకు కావలసిన సమయాన్ని,స్వేచ్ఛను ఇవ్వకుండా,వారికి సంబంధించిన ఫోన్ కార్డును కూడా విద్యార్థులకు ఇవ్వకుండా,సంబంధిత క్లాస్ లేదా హౌస్ టీచర్ల వద్ద ఉంచి ప్రిన్సిపాల్ రూమ్లో పెట్టడం వలన విద్యార్థులు తమ బాధలను తల్లిదండ్రులకు, హెడ్ ఆఫీస్ కి తెలియజేయలేక భయభ్రాంతులకు గురి అవుతుందన్నారు. విద్యార్థులు హెడ్ ఆఫీస్ కి కంప్లైంట్ చేస్తే భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు.అలాగే విద్యార్థులకు చెందాల్సిన ఆహారం,కూరగాయలు ఇతర సామాగ్రిలను ప్రిన్సిపల్,సంబంధిత అధికారులు,సిబ్బంది తమ ఇంటికి,గెస్ట్ హౌస్ కి అక్రమంగా తరలిస్తున్నారన్నారు.దాదాపు ప్రతి గురుకుల పాఠశాలలో 16 సీసీ కెమెరాలు ఉన్నాయి కానీ పర్యవేక్షణ లేక అనేక రకాల అక్రమాలు పాఠశాల సిబ్బందికి, ప్రిన్సిపాల్ కి అలవాటుగా మారిపోయిందన్నారు.అలాగే పీఎం శ్రీకన్ నిధులను కూడా విద్యార్థులకు సౌకర్యాలు అందించకుండా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు విద్యను బోధించాల్సిన వారు మానసికంగా హింసించడం సిగ్గుచేటన్నారు.కేవలం కంజర బాలికల గురుకులం పాఠశాల అనేది కాకుండా,జిల్లా వ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాలలో దాదాపుగా ఈ విధంగా విద్యార్థులపై దాడులు,ఆర్థిక అక్రమాలు జరుగుతున్నాయన్నారు.కాబట్టి గత నాలుగు సంవత్సరాలుగా కంజర పాఠశాల నుండి జరిగిన ఆర్థిక లావాదేవీలపై,విద్యార్థులను కూడా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్,గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి సాయి ప్రసాద్,రాష్ట్ర నాయకులు ఎస్కే అషూర్ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక అమలు తో నూరు శాతం ఉతీర్ణత సాధించాలి

### ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ. లక్ష్మీశా

### ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి..

### పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం.



విజయవాడ, ఫిబ్రవరి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పదో తరగతి పరీక్షలకు సంబంధించి వంద రోజుల ప్రణాళిక అమలు తో నూరు శాతం ఫలితాలను సాధించి ఉతీర్ణత శాతంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదురుకుని ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చేలా విద్యార్థులను



సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు.పదవ తరగతి పరీక్షల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో విద్యార్థుల విద్యా బోధనను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం స్థానిక సూర్యారావుపేటలోని శ్రీ కర్నాటి రామమోహనరావు నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను, పటమటలోని గోవిందరాజు ధర్మఈనాంట్రస్టు నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించిన సమయంలో పదవ తరగతి విద్యార్థులకు రోజువారి మేధా శక్తిని నిర్వహిస్తున్నారు. పరీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలిస్తూ గణితం, సైన్స్, సోషల్ స్టడీస్ కు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాదానాలను రాబట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 11,200 ప్రైవేటు పాఠశాలల నుండి 16,000 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సన్నద్ధం అవుతున్నారన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరేందుకు లోతైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఆశించిన ఫలితాలు పొందగలుగుతారన్నారు. ఇష్టపడి నేర్చుకున్న విషయ పరిజ్ఞానం ఎప్పటికీ గుర్తుండి పోతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైనా ఇష్టపడి చదువితే గుర్తుంటాయన్నారు. తమ పిల్లలు తమల కష్టపడకుండా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకుని స్థిరపడాలనే ఆశతో ఎంతో మంది తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనని పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు అయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. విద్యార్థులకు వచ్చిన ఫలితాలు ఉపాధ్యాయులపై తల్లిదండ్రులలో గౌరవం పెంపొందేందుకు దోహదపడుతాయని అన్నారు. 10వ తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రగామిగ నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట డిఇవో ఎల్. చంద్రకళ, శ్రీ కర్నాటి రామమోహనరావు నగర



పాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సూర్యప్రభ, గోవిందరాజు ధర్మఈనాంట్రస్టు ప్రాధానోపాధ్యాయులు మురళ శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన మహనీయుడు కేసీఆర్

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

### పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు

### సర్కార్ దవాఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు, అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దిన ఘనుడు, మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని షాద్ నగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంతో పాటు దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను




అమలు చేసిన మహనీయుడు, గొప్ప పరిపాలకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, హరితహారం, కేసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడిచిన నేటికీ కేసీఆర్ ని తలచుకుంటున్నారని,ఆయన పాలన తీరును మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు తినిపించారు. కార్యాలయం ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. మహిళా కార్యకర్తలు సైతం ఉత్సాహంగా పాల్గొని కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం కార్యాలయావరణంలో మొక్కలను నాటారు. షాద్ నగర్ సర్కార్ దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేసీఆర్ జన్మదినశీ ఓ పండుగ వాతావరణాన్ని తలపించిందని పలువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, మాజీ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, రాజ్యలక్ష్మి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పట్టణ అధ్యక్షులు ఎం. ఎస్. నటరాజన్, నియోజకవర్గంలోని ప్రధాన ప్రముఖ నేతలు, కార్యకర్తలు, నూతన కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..

# కోర్టు స్టే ఆర్డర్ ఉందని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక వాయిదా

### చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక శుక్రవారం ఉంటుందా లేదా.

### బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ మెజార్టీగా ఉన్న ఎన్నిక జరుపని ఆర్డీవో అనంతరెడ్డి.

### కాంగ్రెస్ కుట్రపూరితమైన రాజకీయాల్ని మానుకోవాలి.

### బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక అయిన టేకుల సుదర్శన్ రెడ్డి.

### బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 17: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక వివిధ రాజకీయ స్వలాభం కోసమే వాయిదా వేస్తున్నారని, తాత్కాలికంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నుకున్న టేకుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,గత మూడు రోజులుగా కాంగ్రెస్ పార్టీ రాజకీయ



కుట్రతో మా కౌన్సిలర్లను వర్తిల్లతో రకరకాల ప్రలోభాలకు గురి చేస్తూ, కోర్టు ఆర్డర్ ఉందని ఈరోజు మళ్లీ కూడా వాయిదా వేయడం అనేది ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్న విషయం ఇబ్రహీంపట్నం పట్టణ ప్రజలు గమనించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల యాదగిరి కిడ్నాప్ అయ్యారని విలేకరులు అడగగా బిఆర్ఎస్ పార్టీ వల్లే మిమ్మల్ని కిడ్నాప్ చేశారని అడగగా తను మాట్లాడుతూ, నేను సేఫ్ జోన్ లోనే ఉన్నాను అన్నారు. నా కుటుంబ సభ్యులు నేను కనబడట్లేదు మిస్సయిన అని కేసు పెట్టిన విషయం నాకు తెలిసింది.కానీ నేను కోర్టులో బిఆర్ఎస్ పార్టీ నుంచే కౌన్సిలర్ గా గెలిచాను. కనుక నా నా అంతట నేనే వెళ్ళిపోయాను అని ఆయన స్పష్టం చేశారు. నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో



కార్యకర్తలతో నాకు ఎలాంటి ఒత్తిడి లేదన్న విషయం ఇబ్రహీంపట్నం ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్డీవో అనంతరెడ్డి మాట్లాడుతూ, కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నందున తాత్కాలికంగా కోర్టు నుంచి వచ్చేటువంటి సమాచారాన్ని బట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుంది. అని ఈరోజు మాట్లాడుతూ శుక్రవారంకి వాయిదా వేస్తున్నట్టుగా తెలిపారు. కోర్టు నుంచి ఎప్పుడు ఆర్డర్ వచ్చిన ఎమ్మటే కచ్చితంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని ఆయన తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా ఉంటుందని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పైనబిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ధీమగా ఉన్నారు.ప్రజల తీరుపై తుది నిర్ణయం ప్రజలు మాకు మెజార్టీ ఇచ్చారు కనుక ఎన్ని అవాంఛనీయ సంఘటనలు జరిగిన. ఎంతమంది రాజకీయ కుట్రలు చేసినా ఇబ్రహీంపట్నం చైర్మన్ కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంటుంది అని పార్టీ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి బంటి అన్నారు.

## చతిస్గఢ్లో 12 మావోయిస్టు స్మారక స్తూపాలకు కూల్చివేత



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: బీజాపూర్ జిల్లా లో మావోయిస్టులకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఇంటెన్సివ్ యాంటీ-నక్సల్ ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాలు మరో పెద్ద విజయాన్ని సాధించాయి. వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో నిర్వహించిన ఈ ఆపరేషన్ సమయంలో, భద్రతా దళాలు 12 మావోయిస్టు స్మారక చిహ్నాలను కూల్చివేసాయి. మావోయిస్టులు అమర్చిన రెండు ఐఈ డి లను కూడా సురక్షితంగా నిర్వీర్యం చేశారు, దీనివల్ల పెద్ద విషాదం తప్పింది. 12 మావోయిస్టు స్మారక చిహ్నాలు నేలమట్టం అయ్యాయి. ఈ సంఘటన గూర్చి పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ఆధిపత్యంలో, సిఆర్పిఎఫ్ డి/214 బృందం పిల్లూర్ అటవీ ప్రాంతంలో తీవ్ర శోధన ఆపరేషన్ నిర్వహించిందని అన్నారు. ఈ ఆపరేషన్ సమయంలో, బడే కాక్లేర్, పుల్గుండం గ్రామ సమీపంలోని వివిధ ప్రదేశాలలో మావోయిస్టులు నిర్మించిన 12 మావోయిస్టు స్మారక చిహ్నాలు కనుగొనబడ్డాయి. భద్రతా దళాలు వ్యూహాత్మకంగా మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి క్షుణ్ణంగా శోధన ఆపరేషన్ నిర్వహించాయి. శోధన సమయంలో, అప్రమత్తమైన సైనికులు స్మారక చిహ్నాల సమీపంలో కార్డెక్స్ వైర్తో నిండిన 2 బీర్ బాటిల్ ఐ ఈ డి లను స్వాధీనం చేసుకున్నారు.



## చిన్నారి బాలల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు

### వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశగా ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించిన మహానాయకుడు, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని మంగళవారం ఖమ్మం నగరంలో గల మామిళ్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నామని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడీ సిబ్బందిని సన్మానించి, వారి సేవలను అభినందించారు . సమాజంలో బాలల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సంకల్పించామని తెలిపారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ నాయకత్వం, దూరదృష్టి ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజాసేవే పరమావధిగా తీసుకుని, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కే ఎం డి సి లోక్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ నందు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆరు రోజుల క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి ట్రైనర్ గా సీ ఈ ఓ ఆఫ్ ఐ టి కర్వ్ శరణ్యరామ్ నంబుల వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు కావలసిన స్కిల్స్, నైపుణ్యాలను వివరిస్తారు.






విద్యార్థులు ఉద్యోగం సంపాదించు కోవడానికి కావలసిన మెలకువలను నేర్పుతారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పకుండా ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దీనివలన విద్యార్థులు ఉద్యోగం సంపాదించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను మెలకువలను నేర్చుకొని త్వరగా ఉద్యోగం పొందవచ్చునని తెలియజేశారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. పాపారావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా 11.వ వార్డులో చీరల పంపిణీ చేసిన: వర్ష నాగేష్



నారాయణఖేడ్ ఫిబ్రవరి 17 నేటి శుభోదయ ప్రతినిధి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 11.వ వార్డు వడ్ల గల్లీ, గొల్ల గల్లి, మార్వాడిగల్లి లో ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం వార్డులోని మహిళలకు చీరల పంపిణీ చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న ఖేడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు: బాదల్గామ వర్ష నాగేష్ గారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ షేట్కార్, గోపాల్, అంబదాస్, పల్లె.నారాయణ వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పల్లకి సేవలో సిరికొండ గ్రామ ప్రజలు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 17.: సిరికొండ మండలకేంద్రంలో గల దట్టమైన అడవుల్లో వెలిసిన శ్రీ పర్వత వర్ధిని సహిత లోంక రామలింగేశ్వర స్వామి మహా క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ఘనంగ నిర్వహించుకొని. మంగళవారం భక్తిశ్రద్ధలతో భజనలతో మరియు మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి గ్రామంలో ఘనంగా పల్లకిలో ఉరేగింపు చేయడం జరిగింది. అని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామంలోని భజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, యువత, తదితరులు పాల్గొన్నరు.

## కేసిఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఎర్రవల్లి, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, అభివృద్ధి ప్రదాత, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంగళవారం సాయంత్రం ఎర్రవెల్లి నివాసంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


# స్మాల్ సర్క్యులేషన్ పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై సానుకూల స్పందన

### ఎన్ఎఆర్ఎ ప్రతినిధుల వినతిని స్వీకరించిన సమాచార శాఖ డైరెక్టర్ జిల్లాల స్థాయి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వ స్థాయిలో చర్చలు ప్రారంభం.. సానుకూల పరిణామంగా భావిస్తున్న జర్నలిస్టులు.





విజయవాడ, ఫిబ్రవరి 17: రాష్ట్రవ్యాప్తంగా చిన్న సర్క్యులేషన్ పత్రికలు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో చర్యలు తీసుకుంటుందని సమాచార ఢ ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ ఎస్. విశ్వనాథన్



NATIONAL ACTIVE REPORTERS ASSOCIATION (NARA)
नेशनल थाक्टिव रिपोर्टस असोसियेशन (एन ए आर ए)
నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ( ఎన్ ఎ ఆర్ ఎ)

Bandi Surendra Babu
Founder & President
Maddineni Manasa
General Secretary

To,
Sri K. S. Viswanathan,
Director, Information & Public Relations Department,
Government of Andhra Pradesh,
Amaravati.

Subject: Request for Reconsideration of Empanelment Requirement Acting as a Barrier to Accreditation for Small Newspapers Previously Holding State Headquarters Accreditation – Reg..Req..,

Respected Sir,

We, on behalf of the National Active Reporters Association (NARA), sincerely appreciate the efforts being made by the State Information Department to make the media accreditation system more transparent and aligned with present-day realities.

However, the recent accreditation guidelines that treat empanelment as a mandatory eligibility criterion have created serious difficulties for many small newspapers and district/town-level media organizations that had earlier been granted State Headquarters Accreditation and have responsibly covered government programmes for several years.

We believe this is not merely a professional concern, but an issue that may weaken the role of grassroots media, which is an essential pillar of democracy.

Role of Small Newspapers in Society:

@ Small circulation newspapers:
@ Serve as primary communication platforms delivering government information to ru

తెలిపారు. విజయవాడలో జరిగిన సమావేశంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్ఎఆర్ఎ) ప్రతినిధులు సమగ్ర వినతిపత్రం సమర్పించి చిన్న పత్రికల సమస్యలను వివరించారు. చీూ=ూ ఫౌండర్ – నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ సర్క్యులేటెడ్ పత్రికల ఎడిటర్లు పాల్గొని, ఇటీవల అమల్లోకి వచ్చిన ఎంపానెల్మెంట్ నిబంధనల వల్ల చిన్న పత్రికలు అక్రిడిటేషన్కు దూరమవుతున్న పరిస్థితిని వివరించారు.

### చిన్న పత్రికల పరిస్థితిపై ఆందోళన ప్రతినిధులు వెల్లడించిన ముఖ్యాంశాలు:

గతంలో స్టేట్ హెడ్క్వార్టర్స్ అక్రిడిటేషన్ పొందిన అనేక చిన్న పత్రికలు కొత్త ఎంపానెల్మెంట్ విధానంతో అర్హత కోల్పోతున్నాయి. జిల్లాల వారీగా అమలవుతున్న ప్రమాణాల్లో అసమానతలు కనిపిస్తున్నాయి. చిన్న పత్రికలకు 6--7 నెలల అటెండెన్స్ కోరుతూ, పెద్ద పత్రికలకు కేవలం 3 నెలల క్లిప్పింగ్స్ మాత్రమే తీసుకోవడం జరుగుతోంది. అటెండెన్స్ నమోదు వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల హాజరు ఉన్న రోజులు కూడా నమోదు కాకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి. పబ్లికేషన్ సెంటర్లో సమర్పించిన హాజరును ప్రామాణికంగా పరిగణించకుండా ప్రతి జిల్లాలో విడిగా ఆధారాలు అడగడం ప్రాయోగికంగా కష్టసాధ్యమవుతోంది. గతంలో అమలులో ఉన్న మూడు నెలల పత్రికల సమర్పణ విధానం మార్పులతో చిన్న పత్రికలు సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ప్రధాన వేదికలుగా ఉన్న చిన్న పత్రికల కొనసాగింపే ప్రశ్నార్థకంగా మారుతోంది.

### డైరెక్టర్ సానుకూల హామీ

వినతిని స్వీకరించిన డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న పత్రికల సమస్యలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సంబంధిత మంత్రి స్థాయిలో చర్చించి సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని పేర్కొన్నారు.- గతంలో స్టేట్ హెడ్ క్వార్టర్స్ లో అక్రిడిటేషన్ కలిగిన పత్రికలకు భవిష్యత్తు జాబితాల్లో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.- కమిటీల వ్యవస్థ, అటెండెన్స్ విధానం, ఎంపానెల్మెంట్ నిబంధనలపై పునఃపరిశీలన జరుగుతుందని వెల్లడించారు.- చిన్న సర్క్యులేషన్ పత్రికలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### జిల్లాల స్థాయి సమస్యలపై ప్రత్యేక స్పందన

జిల్లాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై డైరెక్టర్ ప్రత్యేకంగా స్పందిస్తూ - జిల్లాల వారీగా స్పెసిఫిక్ సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.- జిల్లా సమాచార శాఖ అధికారులు స్పందించని పరిస్థితుల్లో తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తానన్నారు.- ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, వ్యక్తిగత కారణాల వల్ల కొంతకాలం అటెండెన్స్ లోపించినా చిన్న పత్రికలకు అన్యాయం జరగకుండా సహానుభూతితో వ్యవహరిస్తామని తెలిపారు.- ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన అటెండెన్స్ సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

### సమస్యల పరిష్కారానికి ఎన్ఎఆర్ఎ సూచనలు ఎన్ఎఆర్ఎ ప్రతినిధులు తమ వినతిలో ఈ సూచనలు చేశారు:

ఎంపానెల్మెంట్ను అక్రిడిటేషన్కు తప్పనిసరి అర్హతగా పరిగణించకూడదు. పత్రికల అనుభవం, నిరంతర ప్రచురణ, విశ్వసనీయతను ప్రధాన ప్రమాణాలుగా తీసుకోవాలి. అటెండెన్స్ నమోదు వ్యవస్థను డిజిటల్ విధానంలో పారదర్శకంగా అమలు చేయాలి. చిన్న సర్క్యులేషన్ పత్రికలకు ప్రత్యేక రక్షణాత్మక విధానం రూపొందించాలి. జిల్లాల మధ్య తారతమ్య విధానాలను తొలగించి సమాన ప్రమాణాలు అమలు చేయాలి.

### న్యాయం జరుగుతుందనే ఆశాభావం

సమావేశం అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, చిన్న పత్రికల సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో స్థానిక మీడియా పాత్రను బలపరచే దిశగా ఈ చర్యలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

### సమావేశంలో పాల్గొన్న వారు

ఈ సమావేశంలో ఎన్ఎఆర్ఎ ఫౌండర్ – నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, క్యాపిటల్ వాయిస్ ఎడిటర్ పి బుచ్చిబాబు, ఈపీపీ కుమార్, గరుడవేగ ఎడిటర్ రమేష్, రాజధాని వాయిస్ ఎడిటర్ పూర్ణచంద్రరావు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, వివిధ చిన్న సర్క్యులేషన్ పత్రికల ఎడిటర్లు, ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వ స్థాయిలో చర్చలు ప్రారంభమవడం సానుకూల పరిణామంగా భావిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

# గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు బాలల దూరం!

### మంత్రి నారా లోకేష్

అమరావతి, ఫిబ్రవరి 17 : గత ప్రభుత్వం 2019-24 నడుమ జీవో 117 తేవడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక జీవో 117 రద్దుచేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ -- వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ -- వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లులచెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించింది. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడింది. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యాన నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టారు. మనబడి - మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో అనేక పాఠశాలలు దెబ్బతిన్నాయి. నాటి చంద్రబాబు గారి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ,టీడీపీసానుభూతిపరులుపనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోండి. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు పూర్తిచేయాల్సిందిగా గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

# త్వరలో 1,291 పారిశుధ్య, 142 కుక్, కమాటీల పోస్టుల భర్తీ

అమరావతి, ఫిబ్రవరి 17 : త్వరలో బీసీ హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బంది, 142 మంది కుక్ కమాటీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, ఆరు గురుకులా పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామన్నారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నామని, ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం-2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మంది బీసీ లబ్ధిదారులకు రూ.31,331.25 కోట్లు అందించామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ ప్రశ్నకు మంత్రి సవిత స్పందించారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రెండు కళ్లలాంటి వారన్నారు. బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. 2014-19లోనూ, ప్రస్తుతం బీసీలను అన్ని విధాలా ఆదుకోడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారని, త్వరలో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారని వెల్లడించారు. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్త అనే పాలసీ ద్వారా బీసీలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### త్వరలో 10 ఎంజేపీ గురుకులాల స్థాపన

1,100 బీసీ సంక్షేమ హాస్టళ్లలో 84,446 మంది విద్యార్థులకు వసతి, 109 ఎంజేపీ గురుకులా పాఠశాలల్లో 39,832 మందికి వసతితో పాటు విద్యా బోధన చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. పీఎం-యశ్వసీ పథకం కింద 3,05,840 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.145 కోట్లు విడుదల చేశామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హాస్టళ్లు, గురుకులాల్లో యూపీఎస్ లు, ఆర్వో ప్లాంట్లు, దోమ తెరలు, వంటగది పాత్రలు వంటి సౌకర్యాలు అందించడానికి రూ.69.33 కోట్లు మంజూరు చేశామన్నారు. హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది అదనపు వంటవారిని, కామాటీ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామన్నారు. రూ.160.60 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టమన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద హాస్టళ్లలో 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ పనులన్నీ పురోగతిలో ఉన్నాయన్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రాక్ సూట్లు, బూట్లు అందించామన్నారు. కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, 6 ఎంజేపీ గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు(ఎంటీఎఫ్) కోసం రూ.420.72 కోట్లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ (ఆర్టీఎఫ్) కోసం రూ.933.76 కోట్లు కేటాయించామన్నారు.



### జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం

రాష్ట్రంలో 13 బీసీ స్టడీ సర్కిళ్లతో పాటు విజయవాడలోని గొల్లపూడిలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశామని మంత్రి సవిత తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ కోసం 6,364 మందికి ఉచిత శిక్షణ ఇవ్వగా, 281 మంది టీచర్లగా ఎంపికయ్యారన్నారు. 13 ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో బీసీ భవనాలను మంజూరు చేయగా, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఆ భవన నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఏలూరు, నెల్లూరు, కర్నూలులో పనులు పురోగతిలో ఉన్నాయని, ఆయా భవనాల నిర్మాణాలకు రూ.18.69 కోట్లు అవసరమై ఉందని తెలిపారు.

### 20 నెలల్లో బీసీలకు రూ.31,331 కోట్ల పంపిణీ

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం-2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మందికి రూ.31,331.25 కోట్లు అందించామని మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకార కార్పొరేషన్ ను స్థాపించామన్నారు. గీత కులాలకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించబోతున్నామన్నారు. సెలూన్లు ఉన్న నాయీ బ్రాహ్మణులకు 150 నుంచి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ పెంచామన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620